# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 3 | ఫిబ్రవరి, 2022 | పుటలు 30


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 4-6 | కీర్తి కిరీటాలు |
| 7 | సంపాదకీయం |
| 7 | ముఖాముఖీ |
| 8-9 | బహిరంగ వేదిక |
| 10-12 | ఆలంబన క్షేత్రం |
| 13 | తెలంగాణ |
| 14-16 | ఆంధ్ర ప్రదేశ్ |
| 17-18 | ఛత్తీస్ గఢ్ |
| 19 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 20-21 | కలం స్నేహితులు |
| 22 | వివాహ వేదిక |
| 23 | ఆరోగ్యమస్తు |
| 24 | సౌందర్యమస్తు |
| 25 | ప్రతిభాస్థలి |
| 26 | భువన కరణం |
| 27 | మన సంపదలు |
| 28-30 | ఐక్యవేదిక విశేషాలు |


## చరిత్ర పుటల్లో పట్"నాయకులు"

క్రీ. శ. 1402 20 మధ్య కాలంలో కొండవీటి రాజ్యాన్ని కోమటి వేమారెడ్డి పరిపాలిస్తుండగా అతని యొద్ద గజరావు తిప్పనాయకుడు అను శిష్టకరణ జాతీయుడు సైనికాధిపతిగా ఉండేవాడు. అదే విధంగా క్రీ. శ. 17వ శతాబ్దంలో శ్రీకాకుళం తక్కు గోల్కొండ నవాబు పరిపాలనలో నుండగా షేర్ మహమ్మద్ ఖాన్ అనునాతడు ఫౌజుదారుగా ఉండేవాడు. ఈయన హిందువుల తిరుగుబాటును అణచలేక పోయాడు. అప్పుడు గోల్కొండ నవాబులు పట్టునాయకుడు ఈ నారాయణ డబ్బీరు అను సైనికాధిపతిని శ్రీకాకుళం పంపారు. (ఈయన సైనికాధిపతిగా గాక మంత్రిగా ఉండేవాడని కొందరు చరిత్ర కారులు వ్రాసారు.)

చరిత్ర పుటలలోనికి ఎక్కని పట్టునాయకులెందరో ఉన్నారు. కాలక్రమేణ పట్టునాయకులు పట్నాయకులుగా పరనాయకులుగా రూపాంతరం చెందింది. ఈ బిరుదు నకు సరియైన అర్థము తెలియక పలురకాలుగ అర్థములను చెప్పారు. రాజులకు పట్టాభిషేకం జరిగేటప్పుడు పట్టు కిరీటాన్ని ధరింపజేసేవారు గనుక పట్టునాయకులు అన్నారని కొందరు పురాణములలో వ్రాసారు. 'పాఠ్' అంటే చదువు. విద్యాగురువులు గనుక పాఠ్ నాయకులని కొందరు వ్రాసారు. గురువులు నాయకులెలా అవుతారు?



నవాబు కాలం నుండి శ్రీకాకుళం చరిత్ర అవశేషాలు

ప్రధాన సైనికాధిపతులుగా నుండిన వారిని పట్టునాయకులు అనేవారు. అది పట్నాయకులుగా రూపాంతరం చందింది. (ప్రధాన సైనికాధిపతిగా నుండిన ఒకని కుటుంబము తమ ఇంటి పేరును పట్నాయకునిగా పెట్టుకున్నారు.)

*(మన సమాజ చరిత్రపై, విజయనగరం కు చెందిన విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు,* ***శ్రీ గుంపస్వామి కరకవలస*** *గారి వ్యాఖ్యానం ఆధారంగా.)*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## గణతంత్ర వేడుకల్లో మన కరణాలు



హైదరాబాదులో సన్నిహితులతో శ్రీ డీ వీ కృష్ణారావు గారు.



ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలోని జడ్.పి. పాఠశాలలో శ్రీ పి.వి.వి. ప్రసాద్ రావు.



శ్రీమతి .రాజకుమారి పాత్రో,
తిలక్ భారతి స్కూల్, రాయపూర్.



జిల్లా కలెక్టర్ శ్రీకేష్ గారి చేతుల మీదుగా అవార్డు
తీసుకొంటున్న డా. బుడుమూరు రాజేష్.



విశాఖపట్నంలో శ్రీ సన్
మూర్తి



షాద్ నగర్ సమీపంలో శ్రీ
పక్కి మూర్తి



మక్కువ మండలం లో విజయనగరం జిల్లా కలెక్టర్ గారి నుంచి ప్రశంసా పత్రాలను అందుకొంటున్న శ్రీ శివ్వం నగేష్ కుమార్, శ్రీ బలివాడ బాల బాస్కరరావు, శ్రీ డబ్బీరు కిరణ్ కుమార్ మరియు శ్రీ బలివాడ గౌరీ శంకర్.

## కాయస్థ ఎన్సైక్లోపీడియా గారడీ

కాయస్థ ఎన్సైక్లోపీడియా గారడీ పలువురి ఆలోచనా విధానంలో ప్రముఖ ఊహల్లోకి ప్రవేశించడం ప్రారంభించింది. బెంగాల్‌కు చెందిన కులీన్ కాయస్థులను, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ చుట్టుపక్కల ప్రాంతాలలోని శ్రీవాస్తవులను దాని బోస్ వేరియంట్‌ను కలుపుతూ, USAలోని జీనోమ్ పరిశోధన యొక్క కాయస్థ ఎన్సైక్లోపీడియా యొక్క కథనం ఇపుడు పాత్రికేయ దృష్టిని కూడా ఆకర్షించింది. సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి మరియు అమితాబ్ బచ్చన్ అనే 3 ప్రముఖ కాయస్థుల మధ్య అంతర్లీనంగా ఉన్న జన్యు తంతును కనుగొనడానికి కథ ప్రయత్నిస్తుంది. మరింత తెలుసుకోవడానికి ఇక్కడ చదవండి:

www.kayasthencyclopedia.com



रिसर्च में दावा

# एक ही परिवार से हैं बोस, शास्त्री और बच्चन!

पत्रिका न्यूज नेटवर्क
patrika.com

नई दिल्ली. एक ओर नेताजी सुभाष चंद्र बोस का नाम इतिहास के पन्नों में उलझा हुआ है, जहां उनकी मौत कब और कहां हुई इस बात पर रिसर्च जारी है वहीं उनको लेकर एक और बड़ा खुलासा सामने आया है। एक रिसर्च के मुताबिक सुभाष चंद्र बोस, बॉलीवुड अभिनेता अमिताभ बच्चन, और पूर्व प्रधानमंत्री लाल बहादुर शास्त्री एक ही परिवार से ताल्लुक रखते थे। यह शोध ऐतिहासिक और वंशावली कार्यों के आनुवंशिक विश्लेषण के आधार पर किया गया है। ये रिसर्च एक प्रतिष्ठित जर्नल में छपा है।

### इतिहास से जीन्स तक का विश्लेषण

### ऐसे किया गया अध्ययन

अध्ययन में ऐतिहासिक तथ्यों, वंशावलियों और डीएनए पर किए गए अध्ययनों को शामिल किया गया। विभिन्न समुदायों के बीच होने वाली शादियों, विस्थापन और संपर्क को भी ध्यान में रखा गया है।

### ये माना आधार

### अमरीकी मेगन प्रिंस की दूर की रिश्तेदार

# సమాజ వార్తవాహిని

## పద్మశ్రీ ప్రీ రిలీజ్ మరియు రిలీజ్ విశేషాలు

16.01.22 ఎస్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై శ్రీ ఎస్.ఎస్. పట్నాయక్ రచన మరియు దర్శకత్వములో నిర్మించిన పద్మశ్రీ సినిమా జనవరి 22న విడుదల కానున్న సందర్భముగా శ్రీకాకుళం NGO హోమ్ లో పత్రికాసమావేశం నిర్వహించారు.

చిత్రం హీరో పక్కి కిశోర్ కుమార్ మాట్లాడుతూ పద్మశ్రీ చిత్రం అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రాఫిక్స్ ఉపయోగించి నిర్మించిన కామెడీ హారర్ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు సంతోషిస్తున్నయున్నామని హారర్ సినిమా. ఈచిత్ర నిర్మాణంలో కొంతభాగం రాజాం తృప్తి రీసార్ట్ పరిసర ప్రాంతాలలో జరిగింది. ఈ సందర్భంగా తృప్తి రిసార్ట్స్ అధినేత మురళి కృష్ణ గారికి ధన్యవాదాలు తీయజేస్తూ, శ్రీమతి సదాశివుని శిరీష నిర్మాతగా, మామిడిసాంభమూర్తి, కొత్త కోటబాలకృష్ణ, పీవీఎస్ రామ మోహన రావు సహనిర్మాతలుగా వ్యవహరించరని అన్నారు.

ఆర్ట్ డైరెక్టర్ శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు మాట్లాడుతూ భారీ సాంకేతిక విలువలతో మంచి గ్రాఫిక్స్ తో నిర్మించిన అత్యుత్తమ కళారూపం పద్మశ్రీ ని అన్నారు. తాను వేసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలబడతాయని ఆన్నారు. శ్రీకాకుళం స్థానిక పరిసరాలతోపాటు స్థానిక కళాకారులు కి మంచి అవ కాశము కల్పించారని అందరూఈ సినిమాను ఆదరించాలని కోరారు.

పాటలరచయిత శ్రీ డబ్బీరు గోవిందరావు మాట్లాడుతూ తొలిసారిగా తనకు పాట రచనకు అవకాశం కల్పించిన డైరెక్టర్ శ్రీ ఎస్.ఎస్. పట్నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు.

విజయనగరం శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సమక్షంలో ముహూర్తపు క్లాప్ తో ప్రారంభించి తీసిన సినిమా పద్మశ్రీ 22 -1-2022నాడు ఆంధ్రప్రదేశ్ లో కొన్ని సినిమా థియేటర్స్ లో యస్ యస్ బేనర్ పై నిర్మించిన పద్మశ్రీ సినిమా అన్ని థియేటర్లలో దిగ్విజయముగా ఆడుతున్న విషయం తెలియచేయటకు సంతోషించుచున్నాము.



పత్రికా సమావేశం




విజయనగరం ఐనాక్స్ లో శిష్టకరణాల తో చిత్ర బృందం

## ప్రపంచ శిష్టకరణం డైరెక్టరీ 2022

ఉచితం ! ఉచితం ! ఉచితం !

ప్రపంచ శిష్టకరణం డైరెక్టరీ 2022లో మీ వివరాలను నమోదు చేసుకోండి.

(ఇప్పుడు మీరు ఇమెయిల్ ద్వారా లేదా కొరియర్ ద్వారా లేదా ప్రత్యుత్తరం పోస్ట్ కార్డ్ ద్వారా పంపవచ్చు… ఈ మూడు మోడ్‌లు ఆమోదించబడ్డాయి)

శిష్టకరణాల్లోని ప్రతి కుటుంబం రిప్లై పోస్ట్ కార్డ్‌పై క్రింది సరళమైన ఫార్మాట్‌లో వ్రాసి వారి వివరాలను 31-3-2022లోపు పంపవచ్చు.

1) కుటుంబ పెద్ద పూర్తి పేరు (ఇంటిపేరుతో)..
2) సంవత్సరాలలో వయస్సు (పుట్టిన తేదీని ఇవ్వవద్దు)
3) నివాస పట్టణం
4) జిల్లా
5) రాష్ట్రం
6) దేశం
7) పెద్దల సంఖ్య (ఆడవారు)
8) పెద్దల సంఖ్య (పురుషులు)
9) కుటుంబ పెద్దలతో సహా మొత్తం పెద్దల సంఖ్య. (7+8)
10) 18 సంవత్సరాల లోపు పిల్లల సంఖ్య (బాలికలు)
11) 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లల సంఖ్య (బాలురు)
12) 18 సంవత్సరాల లోపు పిల్లల మొత్తం సంఖ్య (10+11)
13) కుటుంబంలోని మొత్తం సభ్యులు (9+12)
14) మీ మొబైల్ ఫోన్ నెంబర్
15) మీ ప్రస్తుత పోస్టల్ చిరునామా

మీరు మీ పోస్ట్ కార్డ్‌ని ఈ చిరునామాకు పంపండి:

S Lakshmana Rao
Flat 301, Ashiana Paradise Apartments,
FCI Layout, PMPalem,
Visakhapatnam -530041, AP.

కొంతమంది సభ్యులు ఇమెయిల్ ద్వారా పంపమని అభ్యర్థించారు. ఇమెయిల్ ద్వారా కూడా స్వీకరించాలాల్సి నిర్ణయించాము. మీరు పై వివరాలను ఈ ఇమెయిల్ ఐడికి పంపవచ్చు:

worldsistakaranamdirectory2022@gmail.com

కొరియర్ ద్వారా ఎన్వలప్ / క్లోజ్డ్ కవర్ ద్వారా పంపాలని కొందరు సభ్యులు అభ్యర్థించారు. మేము ఈ మోడ్‌ను కూడా అంగీకరిస్తాము.

కొంతమంది సభ్యులు డైరీ కోసం అభ్యర్థిస్తూ వారి చిరునామాను మాత్రం పంపారు. కానీ ఇది డైరీ కాదు డైరెక్టరీ.

ఎంట్రీలు మాకు అందిన క్రమంలో మాత్రమే రికార్డ్ చేయబడతాయి. కాబట్టి మొదటి జాబితాలో ఉండాలంటే మీ వివరాలను ఈ రోజే పంపండి .

*ఎస్ లక్ష్మణరావు*
*విశాఖపట్నం*

## మన కుల జనగణన

శిష్టకరణం కుటుంబ సభ్యులకు మనవి.

మనకి సుమారు 650 ఇంటి పేర్లు ఉన్నవి. ఈ లెక్క ప్రకారం మన దాదాపు మూడు లక్షల మంది పైనే జనాభా కలిగి ఉంటాము. కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారం 69 వేల మంది అని చెప్పడం జరిగింది. కుల జనగణన అనే పేరుతో మన కుటుంబీకులు వివరాలను ఒక సంవత్సర కాలంగా సేకరిస్తూ ఇప్పటికి 23 వేల మంది సభ్యుల వివరాలను మేము సేకరించాము. ఇంకా మన పూర్తి వివరాలు తెలియాలి గనుక మన దేశం లో ఉన్నటువంటి వాళ్ళు అందరూ కూడా ఈ జన గణ లో పాల్గొని మీ వివరాలను అప్డేట్ చెయ్యండి. ఈ కింద ఇచ్చిన గూగుల్ ఫారం బ్లూ లింకును క్లిక్ చేసి మీ వివరాలను పొందుపరచండి మన కుల అభ్యున్నతికి పాటుపడండి.

https://forms.gle/vku2J4irc4pLh7ay6

ఇట్లు సదా మీ సేవలో శిష్టకరణం కుల అభిమాని

*మానాపురం సురేష్ కుమార్*
*శిష్టకరణం యువత బృందం*

# కీర్తి కిరీటాలు

## స్టీల్ ప్లాంట్ కన్స్యూమర్ కోపరేటివ్ స్టోర్స్ డైరెక్టర్ గా శ్రీ జగదీష్



స్టీల్ ప్లాంట్ కన్స్యూమర్ కోపరేటివ్ స్టోర్స్ డైరెక్టర్స్ ఎన్నికల్లో శ్రీ బలివాడ తిరుమల జగదీష్ గారు విజయం సాధించారు. వారి విజయమునకు సహకరించిన బంధు వర్గానికి, స్నేహ బృందానికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపిన శిష్ట కరణం అసోసియేషన్ ఉక్కునగరమ్ (స్టీల్ ప్లాంట్) సభ్యులు. శ్రీ జగదీశ్ కు లేఖ తరుపున హార్దిక శుభాకాంక్షలు.

## శ్రీ బి.వి. పట్నాయక్, శ్రీ ఆదిత్య పట్నాయిక్ గార్లకు కథల పోటీలో బహుమతులు

విజయనగరం జిల్లా పార్వతీపురం పట్టణానికి చెందిన నారంశెట్టి బాల సాహిత్య పీఠం నిర్వహించిన జాతీయ స్థాయి బాలసాహిత్య కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ బి.వి. పట్నాయక్ మరియు కన్సోలేషన్ బహుమతిని పొందిన శ్రీ ఆదిత్య పట్నాయిక్ గార్లకు అభినందనలు



నక్క ద్రోహం.. ఎలుక సాయం!

## శ్రీ సత్యసాయి సేవాసంస్థల ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా లక్ష్మణరావు



భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఏపీ రాష్ట్ర అధ్యక్షుని గా శ్రీకాకుళానికి చెందిన శ్రీ రఘుపాత్రుని లక్ష్మణరావు గారు నియమితులైయ్యారు. ఈమేరకు అల్ ఇండియా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు నిమిశ్ పాండ్యన్ ఒక ప్రకటన విడుదల చేసారు.

ఏపీ ప్రభుత్వ రెవెన్యూశాఖ ఉద్యోగిగా సుదీర్ఘ కాలం పనిచేసిన 2020 లో పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం సాయి పిలుపు మేరకు పూర్తిస్థాయిలో సేవలను మరింతగా అందిస్తూ రాష్ట్ర అధ్యక్షునిగా పదోన్నతి పొందారు. జిల్లాలో గల వివిధ అధికార, అనధికార, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద, సేవా సంస్థల ప్రతినిధులు ఆయనకు ఈ సందర్భంగా అభినందించారు.

## సేవా రత్న మూర్తి కి కవనోద్దండ పురస్కారం

ఉస్మానియా తెలుగు రచయితల సంఘం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా జాతీయ స్థాయిలో కవితల పోటీలు అంతర్జాలం ద్వారా నిర్వహించారు. ఈ అంతర్జాల పోటీల్లో విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణానికి చెందిన సేవా రత్న. కళా రత్న గ్రహీత పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా కవితలు, పద్యాలు, గేయాలు రాసినందుకు గాను ప్రశంశిస్తూ తెలుగు వెలుగు సాహిత్య వేదిక వ్యవస్థాపకులు మూర్తి కి కవనోద్దండ పురస్కారం అందజేశారు. ఉస్మానియా తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ ఎల్మల, ఉపాధ్యక్షులు పసుపునూరి మొదలగు వారు మూర్తి కి కవనోద్దండ పురస్కారం, 2020-21 ప్రశంసా ధ్రువపత్రాన్ని అంతర్జాలం ద్వారా అందజేసి అభినందించారు.




## "కవిమిత్ర" డా. గోవిందరావు

ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ హెచ్ఆర్ఎం, కామర్స్ మేనేజ్ మెంట్ విభాగంలో పరిశోధన చేసిన జి.కె. పట్నాయక్‌కు పిహెచ్‌డి లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి పిహెచ్‌డి ప్రొసీడింగ్ ను పట్నాయక్ అందుకున్నారు. ఆ విభాగం ఆచార్యులు పి. అరుణ్‌కుమార్ పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేసారు. జి.కె. పట్నాయక్ ఆదిత్య బిజినెస్ స్కూల్ లో మేనేజ్ మెంట్ విభాగంలో ఫాకల్టీ మెంబర్ లెక్చరర్ ఇన్ మేనేజ్ మెంట్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.



## గాన పోటీలో శ్రీమతి రాగ చంద్రిక విజయం



లయన్స్ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పాటల పోటీల్లో శ్రీ పక్కి నరేష్ గారి భార్య, వరంగల్‌కు చెందిన పక్కి రాగ చంద్రిక గారు విజేతగా నిలిచింది. ఆమె 321 మంది సబ్స్క్రైబర్లతో మన యూ-ట్యూబర్లలో ప్రముఖమైనవారు.

## డాక్టర్ నూకరాజు కు ప్రతిష్టాత్మక పదవీగౌరవం



డా. నడుకూరు నూకరాజు గారు అఖిల భారత సైకియాట్రిస్ట్స్ సొసైటీ అద్యక్షులుగా ఎన్నికయ్యారు.

పార్వతీపురం దగ్గర కురుపాం వాస్తవ్యులు కీ.శే. నడుకూరు ధర్మారావు మరియు శ్రీమతి కౌశల్యమ్మ ల సంతానమైన శ్రీ నూకరాజు గారు ఆంధ్ర మెడికల్ కళాశాల లో ఎంబీబీఎస్ పూర్తిచేసి, సెంట్రల్ సైకియాట్రిస్ట్స్ ఇన్స్టిట్యూట్ లో సైకియాట్రిస్ట్స్ పూర్తిచేసి, వెల్లూర్ మెడికల్ కాలేజీలో కెరీర్ ప్రారంభించి, అనంతరం విశాఖపట్నం కెజీహెచ్ లో సైకియాట్రిస్ట్స్ విభాగానికి సేవలందించి, ఆ హాస్పిటల్ కే సూపరింటెండెంట్ గా ఉన్నత సేవలందించారు

విశాఖపట్నం లో ఓ ప్రైవేటు హోటల్ లో జరిగిన సమావేశంలో శ్రీ నూకరాజు గారు ఐపిఎస్ అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేసారు.

శిష్టకరణ సమాజానికి గర్వకారణం అయిన శ్రీ నూకరాజు గారు సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ శాశ్వత సభ్యులు గా తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు

వారికి హృదయపూర్వక అభినందనలు

# కీర్తి కిరీటాలు

## శ్రీ శ్రీనివాస్ కు జనరల్ మేనేజర్ అవార్డు

శ్రీ శ్రీనివాస పట్నాయక్, చీఫ్ స్టాఫ్ మరియు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్, ఇండియన్ రైల్వేస్ జనరల్ మేనేజర్ అవార్డ్ 2021ని అందుకున్నారు, ఇది సౌత్ ఈస్టర్న్ రైల్వేస్ ద్వారా చాలా ప్రతిష్ఠాత్మకమైన అవార్డు, ఆయన ఆదర్శప్రాయమైన పని మరియు భక్తికి లభించిన పురస్కారం ఇది.



## శ్రీ శ్రీకాంత్ గారికి ఆంధ్ర లెజెండ్ సేవ పురస్కారం

ఆదరణ వెల్ఫేర్ సొసైటీ, మార్కాపురం, ప్రకాశం జిల్లా వారు శ్రీ పొట్టిశ్రీరాములు గారి జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాలలో సేవలు (సోషల్ వర్కర్, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయులు) మొదలైన సేవలు అందించిన వారికి గుర్తించి, ఇస్తున్న ఆంధ్ర లెజెండ్ సేవా పురస్కారం 2022 అవార్డ్స్ లో మన శిష్టకరణ ప్రముఖులు, సాహితీవేత్త, విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీ డబ్బీరు శ్రీకాంత్ గారిని రచయిత గా గుర్తించి అవార్డుకు ఎంపికచేయడం అభినందనీయం. శ్రీ డబ్బీరు శ్రీకాంత్ గారికి అభినందనలు తెలియజేద్దాం




## శ్రీ ఉమామహేశ్వరరావుకు టీవీ2రిజం సత్కారం

తే. 01-01-2022దీన టీవీ2రిజం సంస్థ మూడవ వార్షికోత్సవం, దశపల్ల (జగదాంబ సెంటర్) విశాఖ పట్నంలో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా బాల సాహిత్యం లో విశేష కృషి చేసిన శ్రీ బెహర ఉమామహేశ్వరరావుని, డైరెక్టర్ మరియు వ్యవస్థాపకులు శ్రీ రేగిడి మణిభూషణ్ గారు సత్కరించారు.



## డా. సురేష్ కు సన్మానం

విజయనగరం జిల్లా గంట్యాడ మండల శిష్ట కరణ గ్రూప్ వారు మన విశాఖ వాస్తవ్యులు అయిన శ్రీ డాక్టర్ కుప్పిలి సురేష్ గారి కరోనా టైంలో నే కాకుండా నిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ ఫోన్ ద్వారా లేదా డైరెక్ట్ గా వచ్చిన తను వినుగు చెందకుండా ఏ టైంలో నైనా వైద్య సహాయం ఇంకా ఎన్నో ఉచిత వైద్యసేవలు ఉచిత వైద్య శిబిరాలు (ఒక్క మన కమ్యూనిటీ కాదు అన్ని కమ్యూనిటీలు కు) ఆయన అందుబాటులో ఉండి సర్వీస్ చేస్తు న్నందుకు గౌరవ పురస్కార మెమెంటో ఇస్తు సన్మానం చేశారు.




## శ్రీ తిరుమలరావు కు పలు ప్రశంసలు



1) రాజాం రచయితల వేదిక సభ్యులు, కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కుదమ తిరుమలరావు, రెండు తెలుగు రాష్ట్రాల అంతర్జాల సమావేశంలో పాల్గొని ప్రతిభ చాటారు.

హైదరాబాద్ కు చెందిన తెలుగు వెలుగు సాహిత్య వేదిక వారు సిరినవ్వు పుస్తకాన్ని సమీక్షిస్తూ సమావేశాన్ని నిర్వహించారు. విజయనగరం జిల్లా సాలూరుకి చెందిన మహారచయిత కిలపర్తి దాలినాయుడు రచించిన సిరినవ్వు సాహితీవేత్తల ప్రశంసలు పొందగా అందులో తొలి కవిత సర్వేశ్వరునికి జేజేలు అనే రచనకు శ్రీ కుదమ తిరుమలరావు స్వరకల్పన కూర్చి, పాటరూపంలో వినిపించి సభను రంజింపజేయడంతో నిర్వాహకులు ప్రశంసాపత్రం పంపారు. ఈమేరకు సంస్థ అధ్యక్షులు శ్రీ పక్కి మూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి నారాయణరావు అభినందిస్తూ ప్రశంసాపత్రం పంపారు.

2) కేంద్ర ప్రభుత్వ ప్రశంసాపత్రం: ఆజాదీ కా అమృత మహోత్సవాలలో భాగంగా, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖవారు దేశభక్తి గీత్ పేరిట కవితలను ఆహ్వానించగా తిరుమలరావు పంపిన కవిత ఎంపికైంది. అఖండ భారత్ అనే కవిత పంపి ఈ ప్రశంసాపత్రాన్ని పొందారు.




## రాజాం మున్సిపాలిటీ న్యాయవాదిగా శ్రీ జయదేవ్

రాజాం మున్సిపాలిటీలో ప్రభుత్వ న్యాయవాదిగా తనను నియమించారని ప్రముఖ న్యాయవాది ఆర్ఈసీహెచ్ జయదేవ్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు అందాయన్నారు.

తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాస రావు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జయ'దేవ్ నియామకం పట్ల రాజాం న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# కీర్తి కిరీటాలు

## శ్రీ సత్యనారాయణకు పుచ్చలపల్లి సుందరయ్య అవార్డు

పాలకొల్లు కళా పరిషత్ వ్యవస్థాపకుడు, రంగస్థల నటుడు మానాపురం సత్యనారాయణ, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అవార్డును అందుకున్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ప్రజానాట్యమండలి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అవార్డును అందజేసారు. పొనుగుపాడు గ్రామంలో అభినయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినయ నాటక పరిషత్ 16వ జాతీయ నాటక పోటీల బహుమతీ ప్రదానోత్సవ సభలో నరసారావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు మానాపురం సత్యనారాయణ ను సత్కరించి అభినందించారు



## “టాలెంట్ అఫ్ ది మంత్” చి. సంజన

ఎన్ సిఆర్-ఢిల్లీకి చెందిన వేణుగోపాల్ శేఖరమంత్రి కుమార్తె చి. సంజన శేఖరమంత్రి, టిజిపిసి డిసెంబర్ 2021 ఎడిషన్ యొక్క టాలెంట్ ఆఫ్ ది మంత్ ను మరో ఇద్దరు ఉమ్మడి విజేతలతో గెలుచుకున్నారు. విజేతలు మరో 9 మంది పోటీదారులతో పోరాడారు, వారు వారి వ్యక్తిత్వం, రంగస్థల పనితీరు మరియు వారి చిత్రాల ఆధారంగా, భారతదేశం యొక్క నెం.1 పోటీ మీడియా పోర్టల్ అయిన టిజిపిసి ద్వారా ఆన్ లైన్ వేదికపై మదింపు చేయబడ్డారు. టాప్ 3 ఎంచుకోవడానికి ముందు టాప్ 6 పోటీదారులు జ్యూరీ ప్యానెల్ తో లైవ్ ఇంటర్వ్యూ ద్వారా కూడా వెళ్ళారు.




https://thegreatpageantcommunity.com/2022/01/07/tgpcs-talent-of-the-month-december-2021-meet-the-winners/

## ఉమాకవికి జీవిత సాఫల్య పురస్కారం



హైదరాబాద్ కు చెందిన వల్లూరు శ్రీనివాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం సాహితీ కిరణాలు సంస్థ వ్యవస్థాపకలు, ఆడవరం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, రచయిత భోగెల ఉమామహేశ్వరరావు అంతర్జాతీయ విద్యారత్న లైఫ్‌టైమ్ ఎచీవ్ మెంట్ అవార్డు అందజేశారు. ఈ అవార్డు ఉపాధ్యాయునిగా, రచయితగా తెలుగుభాషాభివృద్ధికి కృషి చేస్తుందుకు గానూ ఇచ్చారు. ఈ అవార్డును గవర్నర్ దత్తాత్రేయ చేతులు మీదుగా అందుకోవాల్సి ఉండగా, కోవిడ్ పరిస్థితులు కారణంగా కొరియర్ ద్వారా ఉమామహేశ్వరరావుకు పంపించారు.

## చి. లాస్య గానం దూరదర్శన్ లో



విశాఖపట్నం గాజువాక శిష్టకరణ సంక్షేమ సంఘం కోశాధికారి శ్రీ మణిపాత్రుని సత్యన్నారాయణగారి అమ్మాయి చి. మణిపాత్రుని లక్ష్మీలాస్య తన స్నేహబృందంతో గానంచేసిన భక్తిగీతాల కార్యక్రమం మన దూరదర్శన్ సప్తగిరి ఛానెల్లో 30-1-2022 నాడు ప్రసారమయింది. చూడడం మిస్సయిన వారి కోసం ఆ కార్యక్రమం యూట్యూబ్ లింకు పెట్టడంజరిగింది. చూడగలరు: https://youtu.be/7frM8WPbY4U

## అయోధ్య రామమందిర నిర్మాణంలో డా కె.ఎస్. రావు



మన శిష్టకరణం విద్యావేత్త, ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె.ఎస్ .రావు (కొండలమహంతి శేషగిరిరావు) గారు తన పర్యవేక్షణలో నిర్మిస్తున్న అయోధ్యలో అత్యాధునిక శ్రీ రామ మందిర ప్రాజెక్టుతో అనుబంధం కలిగి ఉన్నారు, మన వారు అంతటి బృహోత్తర కార్యములో భాగస్వామ్యం పొందినందుకు శిష్టకరణం జాతికే గర్వకారణం అని శుభాకాంక్షలు తెలుపుతోంది లేఖ.

## లయన్ శివాజీ పట్నాయక్ కు పలు సాహిత్య అపురస్కారాలు

మునియేటి రచయితల సంఘం, పెనుగంచిప్రోలు, సంక్రాంతి సందర్భంగా అమ్మమ్మ గారిల్లు అంశంపై నిర్వహించిన కవితల పోటీలో; శ్రీసాయి సరస్వతీ విద్యా వికాస్-సిద్ధపేటి వారి వాల్మీకి సోమన పోతన వేమన సాహిత్య వేదిక వారు నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షికి అక్షరసుమాంజలి కవిసమ్మేళనంలో; మరియు తెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో తేదీ 24/1/22 నాడు నిర్వహించిన చిత్ర కవితల పోటీలో పాల్గొన్న లయన్ శివాజీపట్నాయక్ (శ్రీ పొట్నూరు సింహాచలం) గారికి సాహిత్య పురస్కారాలు లభించాయి.













## శ్రీ ప్రభాకర్ "హైకూ "కు అవార్డు

మన శిష్టకరణ కవి శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు, శ్రీ చిత్తలూరి హైకూ కాలేజీ వారు నిర్వహించిన హైకూ కవితల పోటీ లో తృతీయ బహుమతి పొందారు.



గెలుపొందిన 'హైకూ'

*రాళ్లను తొలుస్తూ*
*అంతులేని పోరాటం*
*ఆకలి చీమలు*

(హైకూ అనేది జపనీస్ కవిత్వం యొక్క పురాతన రూపం, దీనిలో 17 పదాంశములు (syllables), మూడు పంక్తులలో, 5-7-5 నమూనాలో అమర్చబడి ఉంటాయి. జపనీస్ హైకూను ధ్వనులలో లేదా "శ్వాసలు"లో కొలుస్తారని గమనించడం ముఖ్యం, ఆంగ్ల పదాంశములులా కాదు. 5-7-5 నమూనా ఒక రమారమి పద్ధతి మాత్రమే.)

# సంపాదకీయం

## మాటతీరు

ప్రియ బంధువులకు నమస్కారములు.

రెండో వేవ్ దృశ్యాలు, ఇంకా పూర్తిగా మరిచిపోక ముందే నూతన సంవత్సరం మూడో దశ రాక ఘంటికలు కొట్టింది. రెండో దశ లో మన చాలమంది బంధువులు ను కోల్పోయాము. కరోన మాయం కాలేదు... మరలా ప్రకోపం మొదలు అయ్యింది. మనకు తెలిసిన జాగ్రత్తలు అలవాటు గా చేసుకుంటే, బూస్టర్ డోస్ తీసుకొని, ఇమ్యూనిటి పెంచుకుంటే, కొద్ది రోజుల్లో మాములు అయితాదని ఆశిద్దాము.



ఈ రోజు మనము మాట తీరు కుర్చి కొద్ది గా మాట్లాడు కొందాము.

మాట మంచిదైతే ఊరు మంచిదైతాదని నానుడి.

మాటంటే ఏమిటి? "మన మన్సుని ఎదుటి వ్యక్తి గ్రహించగలిగే భాష లో సూటిగా నిరాడంబరం గా ఆవిష్కరించే శబ్దాల మూట".

మన శాస్త్రాల్లో "సమగ్రమైన అర్థానిచ్చే కొన్ని శబ్దాల కూర్పే మాట" అని నిర్వచించారు. మన మాటల్లో తొణికిసలాడే భావం ఎలా ఉండాలి అనే దానికి అనుభవజ్ఞులయిన పెద్దలు ఆరు లక్షణాలు చెప్పారు. అవి ఏమిటంటే సత్యం, హితం, ప్రియం, మధురం, అనూచకతా, మితం. ఈ ఆరు లక్షణాలని ఒక క్రమంలో అలవాటు చేసుకుంటే మనకి శత్రువులే ఉండరని పెద్దల హితోక్తి. ఒంటరిగా హనుమంతుడు లంకకి వెళ్లి కార్యాన్ని సాధించుకుని వచ్చాడంటే అది ఇలాంటి వాక్ శక్తి వలనే. ఎన్నో దేశాలు ప్రాంతాలు దాటి, దారి పొడుగునా అన్ని జాతుల వారు, జంతువులు, వారు వీరు అనే భేదం లేకుండా అందరి ప్రేమని పొంది లంకకు చేరి కర్యసాధకుడై వచ్చాడంటే అది ఈ ఆరు లక్షణాలు నింపుకున్న రాముడి యొక్క మాట తీరే. ఈ ఆరు లక్షణాలు ఏమిటో చూద్దాం.

1. "సత్యం భూతహితం ప్రోక్తం" అని నిర్వచనం. చూసినది చూసినట్లు కొట్టినట్లు కాకుండా ఎప్పుడు, ఎవరివద్ద, ఎంతవరకు ఏమి పలకవచ్చునో తెలిసి పలకడం.

2. హితం అంటే శ్రేయస్సు కలిగేటట్లు పలకడం.

3. ప్రియం అంటే అందరికి నచ్చేటట్లు సత్యం తప్పకుండా, కల్లబొల్లి మాటలు కాకుండా పలకడం.

4. పలుకుల పై పై అందం తో పాటు లోపలి విషయ గాంభీర్యం కూడా ఉన్నప్పుడు అది మధురం అవుతుంది

.5. "లోష్టమర్ది తృణచ్ఛేధీ నఖఖాదీ చ యో నరః ప్రాయస్చిత్తేన శుద్ధ్యేతి సూచకో సుచరేవ హి"

చాడీలు చెప్పడం, మాటలు చేరవేయడం వంటివి చేస్తూ ఎదుటి వారి చెవులు కొరికే వారిని "సూచికులు" అంటారు. వారంత అపవిత్రులు లేరని అంటుంది ధర్మ శాస్త్రం. తెలిసీ తెలియని పాపాలకి ప్రాయశ్చిత్తం ఉంటుందేమో కాని "సూచికుని" పాపానికి ప్రాయశ్చితం లేదు. వాడెప్పుడూ మలినుడే

6. మితము అంటే పొదుపుగ అని అర్ధం. మాట్లాడే కొద్దీ మనిషిలో శక్తి క్షీణించి పోతుంది. మంచి విషయమైనా కాని అవసరానికి తగినంతగా మాత్రమే పదాలని పొందికగా సంక్షిప్త మధురం గా మాటలాడాలి.

వీలయినంత వరకు ఈ లక్షణాలు దృష్టి లో పెట్టుకుని అందంగా మాటలాడడానికి ప్రయత్నం చేద్దాం.

*- జె. వి. చంద్రబాబు*

# ముఖాముఖీ

## సరళత కలిగిన సాధకుడు

సివిల్స్‌ను సాధించడం అనేది చాలా మంది మేధావి యువత కల, అలా సాధించిన వారిలో ఒక శిష్టకరణం శ్రీకాకుళం జిల్లాలోని ఉర్లాంలోని ఒక చిన్న గ్రామం నుండి ఉండటం మరియు అటువంటి వజ్రాలను చేరుకోవాలనే లేఖ యొక్క ఆకాంక్ష, ఈ రోజు శ్రీ ఉర్లాం జయ మన్మధ రావు (యూ జె.ఎం.రావు) వద్దకు చేర్చింది. అతను రైల్వేలో 1988లో ఐ ఆర్ (ఇండియన్ రైల్వేస్ అకౌంట్స్ సర్వీస్) యొక్క గౌరవనీయ కేడర్‌లో చేరిన శిష్టకరణం.



### ఉర్లాం జయ మన్మధ రావు

| | | |
|---|---|---|
| తండ్రి | : | స్వర్గీయ శ్రీ కృష్ణారావు |
| తల్లి | : | దివంగత శ్రీమతి అమ్మాజమ్మ |
| జీవిత భాగస్వామి | : | శ్రీమతి. మంజుశ్రీ పట్నాయక్ |
| పుత్రిక | : | ఎం.డి.మెడికల్ డాక్టర్, ఆస్ట్రేలియా |
| పుత్రుడు | : | వ్యాపార రంగం |

**భారతీయ రైల్వేలో మీ ప్రవేశం గురించి చెప్పండి**

ప్రభుత్వ ఉద్యోగం కోసం UPSC పరీక్ష రాసి, IRASలో విజయం సాధించాను. నేను రైల్వేలో గ్రూప్ 'ఎ' ఆఫీసర్‌గా చేరినప్పుడు, రైల్వే లోనే పని చేసిన నాన్నగారి కళ్లలో గర్వాన్ని చూడలేకపోయాను. చిన్నతనం లోనే కుటుంబ భాధ్యతలు మోసాను.

**మీకు రైల్వేలో ఎన్నో గౌరవనీయమైన అవార్డులు ఉన్నాయని లేఖకు తెలిసింది. దయచేసి అదే షేర్ చేయండి.**

ఉద్యోగరీత్యా ఆల్-ఇండియా సర్వీస్ కాబట్టి వివిధ రైల్వే జోన్‌లలో పనిచేశాను. నా సర్వీస్‌లో జరిగిన కొన్ని ముఖ్యమైన సంఘటనలను మీతో పంచుకుంటున్నాను.

నేను సికింద్రాబాద్‌లో విజిలెన్స్ ఆఫీసర్‌గా ఉన్నప్పుడు, 10.0 కోట్లకు పైగా హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ కు సంబంధించిన పెద్ద కుంభకోణం వెలుగులోకి వచ్చింది, ఇందులో 105 మంది ఉద్యోగులు ఉన్నారు. దర్యాప్తు సమయంలో, నాకు బెదిరింపు కాల్స్ వచ్చాయి, ముఖ్యంగా సైట్ తనిఖీ సమయంలో, కానీ నేను సమస్యాత్మక ప్రదేశాన్ని ధైర్యంగా సందర్శించాను. ఈ దర్యాప్తులో, ఇద్దరు కింగ్ పిన్ లు మినహా మోసపోయిన ఉద్యోగులను నిర్దోషిగా ప్రకటించాలని నేను సిఫారసు చేసిన నా నివేదికను రైల్వే బోర్డు అపెక్స్ బాడీ విస్తృతంగా ప్రశంసించింది. అప్పటి రైల్వే మంత్రి శ్రీ నితీష్ కుమార్ ఈ నివేదికను ప్రశంసించి నాకు ప్రత్యేక సాధన అవార్డును ప్రకటించారు.

నేను విశాఖపట్నం - భువనేశ్వర్ మరియు పూరీ సెక్షన్ల రైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్ట్ ఫైనాన్స్ హెడ్‌గా పని చేస్తున్నప్పుడు, విద్యుదీకరణ పనుల కోసం రైల్వే ట్రాక్‌ల పక్కన ఉంచిన లక్షల రూపాయల విలువైన విద్యుత్ రాగి వైరు తరచుగా కనిపించకుండా పోయిందని మేము గమనించాము నేను ఒక ఆలోచన చేసి దానిని అమలు చేసాను. తీగల్లో అధిక వోల్టేజ్ కరెంట్ పాస్ అవుతుందని ప్రకటనలు మరియు స్క్రోలింగ్ నిరంతరం రేడియో మరియు దూరదర్శన్ ఒరియాలో చూపబడింది. దీంతో ఈ ఖరీదైన వస్తువులను దొంగిలించే సంఘటనలు నివారించబడ్డాయి. అకస్మాత్తుగా, అన్ని దొంగతనాల సంఘటనలు ఆగిపోయాయి మరియు ఇది ప్రభుత్వ ధనాన్నికోట్లలో కోల్పోవడం ఆపగలిగింది. ఈ సంఘటన రైల్వే యాజమాన్యంలోని ఉన్నత స్థాయిలలో కూడా గుర్తింపు పొందింది.

భువనేశ్వర్ లో ఈస్ట్ కోస్ట్ రైల్వే రైల్వే రైల్వే సంపాదనకు నేను హెడ్ గా ఉన్నప్పుడు, రోజువారీ స్టేషన్ సంపాదన యొక్క బ్యాంక్ డిపాజిట్లు నా భాధ్యత. రెండు బ్యాంకులు, రుసుము వసూలు చేసి, కొన్ని స్టేషన్ల నుండి నగదును, తీసుకు వెళ్ళేవి. కాని చిన్న స్టేషన్లకు సేవ చేయడానికి విముఖత చూపాయి. అపుడు నేను అన్ని జాతీయ బ్యాంకులకు, అన్ని స్టేషన్లలో నగదు ను ఉచితంగా తీసుకు వెళ్ళే వారికి, ఇపుడు ఉన్న బ్యాంకుల ఏర్పాట్లను రద్దు చేస్తూ, భారీ రైల్వే వ్యాపారాన్ని అందిస్తామని చెప్పాను. మూడు బ్యాంకులు, నక్సల్స్ సోకిన ప్రాంతాల్లో మినహా అన్ని స్టేషన్లను కవర్ చేస్తూ, దీనికి అంగీకరించాయి. ఈ చర్య ద్వారా బ్యాంకులకు వెళ్లే సిబ్బంది ఆటో ఖర్చులు ప్రతి నెలా లక్షల రూపాయలు ఆదా అయ్యాయి, మరియు భద్రతా సిబ్బంది (ఆర్ పిఎఫ్) కొన్ని చిన్న స్టేషన్ల నుండి ఉపసంహరించబడ్డారు.

ఈ విధంగా రొటీన్ కాకుండా విశిష్టమైన పనిని చేసినందుకు, నేను తీవ్రమైన పోటీ మధ్య ఉన్నత స్థాయిలో 13 వ్యక్తిగత లీడర్‌షిప్ మరియు గ్రూప్ అవార్డులను అందుకున్నాను.

**మన సంఘానికి మీ సేవల గురించి చెప్పండి**

నా ప్రభుత్వ ఉద్యోగం కారణంగా నేను అసోసియేషన్‌లలో క్రియాశీల పాత్ర/పోస్ట్‌ని చేపట్టలేను. సమయం దొరికితే కమ్యూనిటీ అసోసియేషన్ మీటింగ్‌లకు హాజరవ్వడంతోపాటు, నా సేవాసమయంలో మన సంఘం బంధువులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సాధ్యమైనంత వరకు సహాయం చేశాను. నేను శిష్టకరణం సంఘం అభ్యున్నతికి గట్టి మద్దతుదారునిగా ఉంటాను. అన్ని విభేదాలను తొలగించి, మన కోసం మనం ఐక్యంగా పని చేయాలి మరియు ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కష్టపడాలి.

ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగం ఏదైనా మీ ఉద్యోగాన్ని ఎల్లప్పుడూ ప్రేమించాలని, అది ఇతరుల నుండి మీకు ప్రత్యేక గుర్తింపును పొందడానికి ప్రయత్నించండని మన శిష్టకరణం యువతకు నేను సలహా ఇస్తాను.

*ముఖాముఖీ - జె.వి. చంద్రబాబు*

*సంకలనం - మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## ఈ మధ్య కాలం లో సంక్రాంతి జనవరి 15 న వస్తుంది. ఎందుకు?

**సంక్రాంతి పండుగ, ఇంతకు ముందు సంవత్సరాల్లో జనవరి 14వ తేదీతో పోలిస్తే, ఈ మధ్య కాలంలో జనవరి 15న వస్తోంది... ఎందుకు?**



ఒక చిన్న-సమయ గణన ప్రక్రియను తెలుసుకోండి.

సాధారణంగా, మకర సంక్రాంత్ లేదా పొంగల్ పండుగ ప్రతి సంవత్సరం జనవరి 14 న రావాలి. మనలో చాలా మంది చిన్నప్పటి నుండి ప్రతి సంవత్సరాం జనవరి 14న అని గుర్తుంటుంది. అవునా కాదా? వాస్తవానికి, 1935 సంవత్సరం నుండి, 2007 వరకు, పొంగల్ ప్రతి సంవత్సరం జనవరి 14 న మాత్రమే పడుతోంది. (దానికి ముందు, 1862 నుండి 1934 వరకు, ఇది ప్రతి సంవత్సరం జనవరి 13 న పడేదని తెలుసుకోండి.) కానీ 2008 నుంచి పొంగల్ ప్రతి ఏడాది జనవరి 15న పడుతోంది. 2080 సంవత్సరం వరకు, ప్రతి సంవత్సరం ఇది జనవరి 15 న మాత్రమే పడుతుంది. 2081 సంవత్సరం నుంచి తరువాతి 72 సంవత్సరాలకు అంటే 2153 వరకు, ప్రతి సంవత్సరం జనవరి 16న వస్తుంది.

ఎందుకిలా అంటే,

భారతీయ పంచాంగ సమయ లెక్కల ప్రకారం, సూర్యుడు మకర రాశి సంక్రమణం (ధనూరాశి నుండి) చేసినప్పుడు, ఆంగ్ల సమయం లేదా ప్రపంచ సమయంతో పోలిస్తే, ప్రతీ సంవత్సరం 20 నిమిషాలు ఆలస్యం అవుతోంది. స్థూలగణన ఆధారంగా ఇది మూడు సంవత్సరాలకు ఒక గంట, 72 ఏళ్లకు ఒక రోజుగా మారుతోంది. అర్థమైందా?

భారతీయ పంచాంగ సమయం చాలా ఖచ్చితమైనదని కూడా తెలుసుకోండి, 5000 సంవత్సరాల తరువాత ఖచ్చితంగా సూర్య లేదా చంద్ర గ్రహణం ఎప్పుడు జరుగుతుందో మన పండితులు ఈ రోజు ఖచ్చితంగా చెప్పగలరు. అంటే, ఖచ్చితమైన సమయాల ప్రకారం ఈ విశ్వము ఖచ్చితంగా పనిచేస్తుంది, అందుకే 5000 సంవత్సరాల తరువాత గ్రహణం ఎప్పుడు జరుగుతుందో మనం ఈ రోజు నమ్మకంగా లెక్కించవచ్చు.

*సేకరణ - జె.వి. చంద్రబాబు*

## నా-సమయం (మి-టైం)

క్రొత్తగా అనిపిస్తుంది, కానీ పరిగణించదగినది. సమయం విలువైనది. అవును, కానీ అది మనం కోల్పోయిన జీవితం. అందులో మనల్ని మనం కనుగొనలేనంతగా. మనంపూర్తిగా కోల్పోయాము మరియు వాస్తవానికి మన స్వంత స్వభావాలను కోల్పోతున్నాము.

ఇది పిచ్చిగా అనిపిస్తుంది, అయినప్పటికీ నా-సమయం (మి-టైం) అని పిలవబడేది చాలా విలువైనది.

మనం అనేక విషయాలను ఇష్టపడతాము, కొన్ని చిన్నవిగా ఉండవచ్చు, కానీ అవి మనకు ఆనందాన్ని ఇస్తాయి, కొన్ని పెద్దవిగా అనిపించవచ్చు, కానీ సాధించినప్పుడు మనలో ఒక తెలియని కాన్ఫిడెన్స్ వస్తాది... నిజమేకదా!!

అలాంటప్పుడు మనం ఎందుకు వాటిని మిస్ చేసుకోవాలి? మనం కొన్ని కళలను ఇష్టపడతాము, బహుశా వాటిని కొనసాగించాలని మనం కలలు కూడా కన్నాము. కొన్నిసార్లు మనం వాటిపై కూడా పట్టు సాధించాలని నిర్ణయించుకుని ఉండవచ్చు. కానీ దురదృష్టవశాత్తు, మనం వాటిని అన్వేషించకుండా వదిలివేసాము.

ఇప్పుడు చాలా ఆలస్యమైందని అనుకుంటున్నారా? ఇక చెయ్యటానికి ఏమి ఉంది అని మీరు అనుకుంటున్నారా?? మీ ఊహలను గీయడానికి మీ పెన్సిల్‌ని పట్టండి. అవి పిచ్చి గీతలు అనుకునేవారి కోసం కాదు కదా! మీ కళ మీ మనసు గీసిన గీతలు, దాచుకోండి...మీ కలలను పెయింట్ చేయండి. మీ పాటల అభిరుచిని కొనసాగించకుండా ఎవరు ఆపారు? ఇప్పుడే మొదలుపెట్టండి.

మీకు ఇష్టమైన పాటకి మీరు మీ కాళ్లను ఎందుకు కదిలించరు?? మీరు ప్రకృతిని ప్రేమిస్తే మీ తోటను ప్రారంభించండి...ప్రకృతితోకనెక్ట్ అవ్వండి, మొక్కలు పెంచండి, వాటితో సమయం గడపండి ప్రకృతికి మించిన గురువు, నేస్తం మరొకటి లేదు.

మీ స్వాభావికమైన మరియు నిద్రాణస్థితిలో ఉన్న ప్రతిభ కోసం సమయాన్ని వెచ్చించండి. బహుశా మనం దానిలో నైపుణ్యం సాధించాల్సిన దానిని నేర్చుకోవాల్సిన అవసరం లేదు. ప్రపంచం నుండి కూడా మాకు ఎలాంటి ప్రశంసలు అవసరం లేదు. కానీ మీకు ఇష్టమైన కాలక్షేపాన్ని మీరు కోరుకున్న ఉత్తమ మార్గంలో చేయడంలో ఉన్న ఆనందం ఏదైనా ప్రశంస కంటే పెద్దది మరియు ప్రకాశవంతమైనది.

మనం విలువైన ఈ కాలం ని ఏమీ చేయకుండా చాలా బిజీగా ఉన్నాము అని వాపోతు ఉంటాం...నిశ్చల జీవనశైలి అనేక ఆరోగ్య సమస్యలు మరియు మానసిక సమస్యలకు కారణం. మనం ఒత్తిడికి గురవుతున్నాము మరియు మన శరీరానికి మరియు మన మనస్సుకు ఏమి అవసరమో కూడా మనం మరచిపోతున్నాం. మన శ్రేయస్సు కోసం మనకు శ్రద్ధ అవసరం. మన శరీరానికి మరియు మనస్సుకు మన శ్రద్ధ అవసరం మరియు మన సమయం అవసరం, అదే నా సమయం. 100 రోజుల ఛాలెంజ్‌తో ప్రారంభించండి. మిమ్మల్ని మీరు మరింత సమర్థులుగా మరియు సాధకునిగా చూడండి. ఫ్లాగ్ ఆఫ్ చేసే రోజు ఈరోజే.

కాబట్టి ఇంక దేని నిరీక్షణమీరు దేని కోసం ఎదురు చూస్తున్నారు? దాన్ని వెంటనే ప్రారంభించండి.

అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు!!

*-పక్కి ఉదయ శ్రీ*
*లా ఆఫీసర్, APSRTC, విశాఖపట్నం*

# బహిరంగ వేదిక

## "ఆమె" కు స్వేచ్ఛ లేదు!

స్వేచ్ఛ అనేది ఆమె యొక్క భద్రత లేదా అది స్వతంత్రంగా ఉండకపోవడం మాత్రమే కాదు, బయటికి వెళ్లి పని చేయడం గురించి కూడా కాదు, అలాగే అది స్త్రీ పురుషుల సమానత్వానికి సంబంధించినది కాదు. ఆమె కోసం "సమాజం" ఏర్పాటు చేసిన నియమాలు మరియు నిబంధనల బందిఖానా నుండి బయటపడడమే ఆమెకు స్వేచ్ఛ. ఆమె చాలా నియమాలు మరియు నిబంధనలతో ఖైదు చేయబడింది. ఆమె దాటకూడని నిబంధనలు ఆమెకు సరిహద్దుగా ఉంటాయి. ఆమె తన కోసం నిర్మించిన అన్ని సరిహద్దుల నుండి బయటపడాలి, కానీ ఆమె చేయలేకపోతోంది. ఆమె "ఇజ్జత్" "పరువు" "ప్రతిష్ఠ", ఆమె కుటుంబం యొక్క కీర్తి, "సమాజం" యొక్క ఖ్యాతితో ముడిపడి లేదు. "సమాజం" పేరుతో ఆమె తన కోసం తాను మాట్లాడటానికి లేదు. ఆమె తనను తాను అన్వేషించడానికి, తన అభిప్రాయాలను బహిర్గతం చేయడానికి మరియు తన అభిప్రాయాలను, తన స్వంత జీవితం కోసం, తన స్వంత కెరీర్ కోసం ఆమె నిర్ణయాలు ఇవ్వడానికి ఆమెకు అవకాశం ఇవ్వలేదు. ఆమెకు అవకాశం ఇవ్వకపోతే, ఆమెకు స్వేచ్ఛ ఎలా లభిస్తుంది, ఆమె ఈ చెరసాల నుండి ఎలా విముక్తి పొందగలదు. కానీ ఆమె తనను తాను అన్వేషించుకున్నా, ఆమెను వినడానికి ఎవరూ లేరు, ఆమెకు మద్దతు ఇవ్వడానికి ఎవరూ లేరు. ఎవరైనా ఆమె మాటలు విన్నా, సాధారణంగా మౌనంగా ఉండమని, మాట్లాడకూడదని, తనతో ఇష్టప్రకారంగాకాక "సమాజం" మాట వినమని, ఆమె గురించి ఏమనుకుంటున్నారో, "సమాజం" గురించి ఆలోచించమని సూచిస్తారు. ఎవరైనా ఆమెకు మద్దతు ఇస్తే, మరొకరు ఆమెకు మద్దతు ఇవ్వకుండా ఉంటారు. చాల సార్లు తను చేయాలనుకున్నది, వేసుకోవాలనుకున్నది చేయకుండా ఆపేస్తారు. "సమాజం" ఆమె ఏమి చేయాలి, ఆమె ఏమి ధరించాలి, ఆమె ఎలా ప్రవర్తించాలి మరియు 18 సంవత్సరాల వయస్సు తర్వాత లేదా పరిపక్వత వయస్సు వచ్చిన తర్వాత ఆమె ఎలా కనిపించాలి అని నిర్ణయిస్తుంది. కానీ, పరిపక్వత అంటే వయస్సు కాదు, అది సున్నితత్వం, మర్యాద మరియు ఒక పరిస్థితికి ఎలా స్పందిస్తారు అనేదే. ఆమె వేసే ప్రతి అడుగుకి ఆమె "సమాజం" ద్వారా తీర్పు ఇవ్వబడుతుంది, అది ఆమె కెరీర్ కావచ్చు, లేదా అది ఆమె వ్యక్తిగత జీవితం కావచ్చు, ఆమె వ్యక్తిగత ఎంపికలు, జీవితం పట్ల ఆమె దృష్టి కావచ్చు లేదా ఇతరులకు భిన్నంగా ఉండే ఆమె అభిప్రాయాలు కావచ్చు. ఏ ప్రభుత్వ చట్టాల కంటే చాలా తక్కువ "సమాజం" ఏర్పాటు చేసిన "నిబంధనలు మరియు నియమాలు" అని పిలవబడే ఈ ఊచల మధ్య ఆమెను బంధిస్తే, ఆమె సంతోషంగా జీవితాన్ని ఎలా గడపగలదు, ఆమె తన ఆశలన్నీ కోల్పోతుంది. జీవితం.ఆమె మనసు స్పందించడం ఆగిపోతుంది.ఆమె స్వరం తన ఇష్టాలు మరియు అయిష్టాల గురించి మాట్లాడటం మానేస్తుంది.ఆమె మొదట్లో "సమాజం"కి రోబోగా మారుతుంది.ఆమె "సమాజం" ఏమి చేయాలనుకుంటున్నారో అది మాత్రమే చేస్తుంది.ఆమె ఖైదులో మాత్రమే జీవించగలదు. ఆమె దాని నుండి ఎప్పటికీ, ఎప్పటికీ విముక్తి పొందలేదు, "సమాజం" ఆమెకు కేటాయించిన బందిఖానా నుండి ఆమె బయటకు రాలేదు.

కానీ ఇప్పుడు "ఆమె" ప్రపంచాన్ని అన్వేషించడానికి, అన్ని ఊచల నుండి విముక్తి పొందడానికి, "సమాజం" ఏర్పాటు చేసిన అన్ని నియమనిబంధనలను ఉల్లంఘించాల్సిన సమయం ఆసన్నమైంది. ఆమె బాహ్య ప్రపంచానికి తనను తాను అన్వేషించుకోవాలి మరియు ఆమె ఏమి చేయగలదు, ఆమె ఏమి సాధించగలదు అనే దాని గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ఆమె కోసం చేసిన లేదా పుట్టుకతో ఆమెకు ఇచ్చిన అన్ని సరిహద్దులు మరియు జైలు శిక్షల నుండి ఆమెను విడిపించడానికి మరియు "స్వేచ్ఛ" పొందడానికి ఆమె ప్రజలను ఒప్పించాల్సిన అవసరం ఉంది.

దీనిని సాధ్యం చేద్దాం.

ఇప్పుడు మాట్లాడవలసిన సమయం వచ్చింది.

ఒక అమ్మాయి అన్ని జైలు శిక్షల నుండి విముక్తి పొందే సమయం వచ్చింది.

ఆమెకు "స్వేచ్ఛ" పొందనివ్వండి.

*-డి. శిల్ప, ఢిల్లీ*

*శ్రీమతి డి శిల్ప ఖరగ్ పూర్ కు చెందిన శ్రీ దసుమంతరావ్ కెఎస్ మహంతి మరియు శ్రీమతి డి. అనురాధ కుమార్తె. ఆమె ఇటీవల ఢిల్లీలో శ్రీ పి. శైలేంద్ర రావును వివాహం చేసుకుని రాయ్ పూర్, ఛత్తీస్గఢ్ కు చెందిన శ్రీ పి.రామ్మోహన్ రావు మరియు శ్రీమతి పి.త్రివేణి రావు ల కోడలు అయింది.*

## మా పల్లె పిలిచింది...

మా పల్లె పిలిచింది
జీవితంలో అన్నింటికంటే ఆనందమై నది ఏది
అంటే
మా పల్లె అంటాను నేను
ఎందుకంటే
సమయం నేర్పిన మా ఊరు...
నడక నేర్పిన మా ఊరు...
నడవడిక నేర్పిన మా ఊరు...
చదువు నేర్పిన మా ఊరు...
పాఠాలు ఎవరూ అంతగా నేర్పలేరు

నేటి మా పల్లె యువతకి మా ఊరు భవిత
మన దేశపు ఘన చరిత
విశ్వ యావనిక పై నవ యువత
వారే విలువైన భావి జనత
భాసిల్లె భువన మాన్యత
శోభిల్లె సమత మమత
స్వచ్ఛత పెంచే సతత హరిత
అదే భారత భాగ్య విధాత
ఇదే నా సాహిత్యపు యువ కవిత
అందుకే అంటాను
మా పల్లెయువత మా ఊరు భవిత

మా ఊరు పక్షుల కిలకిల రావాలు గాన
మాధుర్యానికి ఎదిగిన మా పైరు...
ఆనందడోలికల్లో ఓలలాడుతూ నాట్యం
చేస్తున్నాయి...
ఇంటి కొచ్చే పాడిపంటలు...
కమ్మనైన పిండివంటలు...
చలికాచే భోగి మంటలు...
ఏటేట సంక్రాతి ఇంటింటా కొత్త కాంతి...
ఇది కదా సరదాల సంక్రాతి...
దట్టంగా కురుస్తున్న పొగమంచును తప్పించుకుని
పుడమి తల్లిని చేరిన నేను
మమకారపు అనుబంధపు ఆత్మీయ పిలుపులకు
అన్న, మామ, తమ్ము, బావ,
మేట్టు గారు (మాస్టర్ గారు) అంటూ పిలిచే
పిలుపులకి
మురిసిన నా మనసు
నవ వధువులా ముస్తాబైంది
ఒక్కసారి బాల్య జ్ఞాపకాల ఒడిలోకి చేర్చిన నా పల్లెకి
ఏమిచ్చి తీర్చుకోగలను రుణం

*- హరిబాబు బలివాడ విశాఖపట్నం*

# ఆలంబన క్షేత్రం

## శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలలో భాగంగా 25/01/22 ఉదయం, మర్నాడు రిపబ్లిక్ డే సందర్భంగా 100 మంది బిచ్చగాళ్ళ కు ఆహారం మాస్కులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సింహాచలం దేవస్థానం తొలి పాంచాం దగ్గర 30 మంది బిచ్చగాళ్ళ కీ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి రాజ్ గారు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ నూకరాజు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమంలో సైతం శిష్టకరణం ఐక్య వేదిక







శ్రీకాకుళం బస్టాండ్ నందు చలి తో బాధపడుతున్న పేదలకు శిష్టకరణం ఐక్య వేదిక మరియు లేఖ టీం వారు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో నరహరి గారు, నరసింహారావు గారు, నరేష్ గారు, అవిలాల శ్రీధర్ పాల్గొన్నారు.

## శిష్టకరణం కుటుంబాలకు సంక్రాంతి కానుకలు

### నరసన్నపేట లో...

అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, నియోజకవర్గ వైకాపా ప్రతినిధి ధర్మాన కృష్ణచైతన్యలు సూచించారని రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ అన్నారు. సంక్రాంతి సందర్భంగా నరసన్నపేటలో శిష్టకరణ సామాజికవర్గానికి చెందిన పేదలకు వస్త్రాలు, కిరాణా సామాగ్రి పంపిణీ చేశారు. ఆర్నీ పట్నాయక్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు రమేష్ చంటి, బుజ్జిలతో పాటు కొత్తపల్లి రామ్మూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారులు దుర్గాప్రసాద్, ఉమాశంకర్ సరుకుల పంపిణీకి సహకరించారు. ప్రతి పేద కుటుంబం ఈ సంక్రాంతి నుంచి సుఖసంతోషాలతో గడపాలని కృష్ణ ఆకాంక్షించారు. డైనమిక్ ముఖ్యమంత్రి పాలనలో పార్టీలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతునే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కస్పా ప్రసాదరావు, రఘుపాత్రుని శ్రీధర్, శిష్టకరణ ప్రతినిథులు సదాశివుని ప్రభాకరావు, ఎంవీజే మోహనరావు, డబ్బీరు వెంకటరఘు, బెహరా రామ్మోహనరావు, అంపలాం వసంతకుమార్, బి.రాము, అర్ .వైకుంఠరావు, రఘుపాత్రుని చంటి తదితరులు పాల్గొన్నారు.



శిష్టకరణ పేదలకు వస్త్రాల పంపిణీ

(సత్యంన్యూస్, నరసన్నపేట)

### విజయనగరం లో...

విజయనగరం శిష్టకరణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలో పాత బస్టాండ్ సమీపంలోని జ్ఞానోదయ పబ్లిక్ స్కూల్ వద్ద 100 వెనుకబడిన శిష్టకరణ కుటుంబాలకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. పండగ సందర్భంగా నిత్యావసర సరుకులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా శిష్టరణ సంఘం ప్రధానకార్యదర్శి ఎంపి గౌరీశ్వరరావు సుమారు వంద మందికి చీరలు, వంద మందికి నిత్యావసరాలను వితరణ చేయగా 400 కిలోల బియ్యం బలివాడ వెంకటరమణారావు, ధనంజయరావు, గోవింద రావు అందించారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బలివాడ బాలభాన్కరరావు, కార్యదర్శి దులికేశ్వరరావు, విజయనగరం టౌన్ శిష్టరరణ సంఘం ఉపాధ్యక్షులు ఎటి వరప్రసాద్, కార్యదర్శి త్యాడ ప్రసాద్, కుప్పిలి శివప్రసాద్ తదితరులు పాల్గొనారు.



ప్రజాశక్తి 7
శుక్రవారం 14 జనవరి 2022

పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న నాయకులు

**సంక్రాంతి కానుకల పంపిణీ**

ప్రజాశక్తి- విజయనగరం

విజయనగరం శిష్టకరణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలో పాత బస్టాండ్ సమీపంలోని జ్ఞానోదయ పబ్లిక్ స్కూల్ వద్ద గురువారం 100 వెనుకబడిన శిష్టకరణ కుటుంబాలకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. పండగ సందర్భంగా నిత్యావసర సరుకులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా శిష్టకరణ సంఘం ప్రధానకార్యదర్శి ఎంపి గౌరీశ్వరరావు సుమారు వంద మందికి చీరలు, వంద మందికి నిత్యావసరాలను వితరణ చేయగా 400 కిలోల బియ్యం బలివాడ వెంకటరమణారావు, ధనంజయరావు, గోవింద రావు అందించారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బలివాడ బాలభాస్కరరావు, కార్యదర్శి దులికేశ్వరరావు, విజయనగరం టౌన్ శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు ఎటి వరప్రసాద్, కార్యదర్శి త్యాడ ప్రసాద్, కుప్పిలి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Fri, 14 January 2022
epaper.prajasakti.com/c/65593432

## గంట్యాడ లో కుట్టు మెషిన్ ల పంపిణి

8-1-2022 తేదీన విజయనగరం జిల్లా గంట్యాడ మండలం, కొండ తామరపల్లి బాలాజీ కళ్యాణ మండపంలో లో పేద కుటుంబాలకు చెందినవారికి రేషను, బట్టలు కుట్టు మిషనులు, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి అయినా ఎం పి ఎన్ పి గౌరీ ఈశ్వర్ రావు గారు, రాష్ట్ర ఉపాఅధ్యక్షులు బగ్గాం సుధాకర్, రేగ సుధాకర్, విజ్ఞాన జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అయిన కుప్పిలి కీర్తి పట్నాయక్ వారి చేతుల మీదుగా ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ మానాపురం రమేష్, ప్రధాన కార్యదర్శి మానాపురం మురళి పట్నాయక్, ప్రచార కార్యదర్శి మానాపురం శ్రీరామమూర్తి పాల్గొన్నారు.



# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్ వారి ఈవెంట్-8 విజయవంతం



జయనగరం జిల్లా అయ్యన్నపేట జంక్షన్ నందు మదర్ థెరిస్సా కిడ్స్ స్కూల్ లో అదే జిల్లాకు సంబంధించిన బీసీ కాలనీలో నివాసముంటున్న నిరాశ్రయురాలు మరియు వింతతువు రేగిడి లక్ష్మీ గారికి శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ చేయూతనిచ్చే కార్యక్రమం జరిగింది. రేగిడి లక్ష్మీ గారి పరిస్థితి ని తెలుసుకుని శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూపు సభ్యులు శ్రీ జీవీఆర్ మూర్తి గారి రిఫరెన్స్ తో శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ వాట్స్ అప్ గ్రూప్ లో తెలిపిన మేరకు గ్రూప్ సభ్యుల సహాయార్ధం మొత్తం అందిన ఆర్థిక సహాయం 28500/-. ఈ అమౌంట్ లో కొంత అమౌంట్ అనగా 14435/- ను ఆమెతో చిన్న వ్యాపారం పెట్టిద్దామని ఉద్దేశ్యంతో ఆమె అభిప్రాయాన్ని సేకరించి ఆమెకు బట్టల వ్యాపారం నిమిత్తం మెటీరియల్ ను ఆమెను హోల్ సేల్ షాప్ కు తీసుకువెళ్లి శిష్టకరణ హెల్పింగ్ హేండ్స్ గ్రూప్ సభ్యులు శ్రీ జీవీఆర్ పట్నాయక్, శ్రీమతి లక్ష్మీ బలివాడ, శ్రీమతి రఘుపాత్రుని శ్రీవాణి గార్ల సమక్షంలో కనుగోలు చెయ్యబడింది. వాటి తాలూకా ఇన్వాయిస్ లను శ్రీమతి లక్ష్మీ బలివాడ గారు మరియు శ్రీమతి రఘుపాత్రుని శ్రీవాణి గారి చెతులతో ఆమెకు అందించడం జరిగింది. అనంతరం మిగిలిన అమౌంట్ 14065/- ను క్యాష్ రూపంలో గ్రూప్ సభ్యులు శ్రీ త్యాడ చిరంజీవి, శ్రీ జీ ఎల్ వీ రమణ మూర్తి, శ్రీ త్యాడా ప్రసాద్, శ్రీ జీ వీ ఆర్ మూర్తి, శ్రీ రేగ అనిల్, శ్రీ జోగా రావు, పట్నాయికుని శ్రీ రామ్మూర్తి గార్ల చేతుల మీదుగా క్యాష్ రూపంలో ఆమెకు అందజెయ్యడం జరిగింది. ఇంతటితో ఈ ఈవెంట్ నంబర్ 8 ను ముగించడమయ్యింది.

ప్రతి నెల ఏంతో కమిట్మెంట్ తో మనవారికి సహాయం అందిస్తున్న వీరికి "లేఖ "అభినందనలు.

- జె. వి. చంద్రబాబు

## ఆగూరు వారి మెగా వస్త్ర, అన్నదాన వితరణ

తేదీ 13.01.2022న రాజాం దరి కంచరాన వద్ద కీర్తి శిఖరం కీ శే ఏ. వి జగన్నాధ రావు పట్నాయక్ గారి విగ్రహం వద్ద వారి కుటుంబ సభ్యులు వందలాది పేదలకు అన్న వస్త్రాలు పంపిణీ చేశారు. కీ శే ఆగూరి జగన్నాధరావు పట్నాయక్ గారి జ్ఞాపకార్ధం వారి కుమారులు శ్రీ ఎ. నాగార్జున, శ్రీ కృష్ణార్జున, కుమార్తె శ్రీమతి ఏ.వి.ఎస్.ఎస్. స్వా తి వాసంతి, అల్లుడు డాక్టర్ అన్వేష్ ఆమిటి, స్వాతి వాసంతి, కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది పేదలకు అన్న సంతర్పణ, చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్వశ్రీ ఆమిటి రాజేశ్వరరావు, ఉరిటి గోపాలరావు, నందిగాం శ్రీనివాసరావు, ఉమాగౌరి, డొంకాడ రమేష్, రాజా, సాయికుమార్, ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.







## దివ్యాంగులకు ఉచిత పరికరములు చేయూత

స్వతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు, తొలి ఇండియన్ ఆర్మీ స్థాపకుడు, జై హింద్ సింహనాదం తో యావత్ భారత దేశాన్ని ఉత్తేజితుల్ని చేసిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని, చోడవరం ప్రేమ సమాజంలో, ధి ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సమస్త నేతృత్వం లో, L&T సంస్థ ఆర్థిక సహాయంతో, వికాస, ఆర్క్, ప్రేమ సమాజం, వికలాంగుల సంఘం స్వచ్ఛంద సంస్థల సమన్వయం తో గత అక్టోబర్ నెలలో స్క్రీనింగ్, కొలతలు నిర్వహించిన గ్రామీణ జిల్లా దివ్యాంగులకు పరికరాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా FRO బిర్లంగి రాం నరేష్ గారు, అతిథులు గా ఆర్క్ ప్రసాద్, వికాస రవనమ్మ, ప్రేమ సమాజం ప్రసాద రాజు గారు, L&T కొండలరావు గారు, ఎబిలిటీ సంస్థ వ్యవస్థాపకులు పాత్రో, ప్రతినిధులు విమల, శ్వేత, జానీ, రవికుమార్, హన్నా, ఆనంద్ హాజరైనారు. అర్హత పొందిన అందరి దివ్యాంగులకు వారి వారి కొలతలు ప్రకారం పరికరాలను అందించడం జరిగింది. శ్రీ రాం నరేష్ గారు మాట్లాడుతు L&T సంస్థకు, దీ ఎబిలిటీ పీపుల్ సంస్థకు ప్రేత్యేకంగా ధన్యవాదాలు అభినందనలు తెలియజేసి, ఆత్మ స్థైర్యం తో మరియు ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలతో దివ్యాంగులు సమస్యల్ని అధికమించి, అవకాశాలు అందిపుచ్చుకుని, ఆర్థికంగా బలంగా ముందుకు వెళ్లి సమాజం లో మిగిలిన వారికి ఆదర్శంగా వుండగలరని కోరారు. రాం నరేష్ గారికి, ఆర్క్ ప్రసాద్ గారికి, ప్రేమసమాజం రాజు గారికి ధి ఎబిలిటీ పీపుల్ సంస్థ వారు జ్ఞాపికలను అందజేశారు. అందరికి ఆర్క్ ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేసారు.

## చిన్నారులకు, వృద్ధులకు చిన్నారి కానుక



శ్రీకాకుళం పట్టణం వాస్తవ్యులు శ్రీ డి. రామారావు గారు, వారి కుమార్తె చి. సేతుమాధవి మానవతా దృక్పథంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా ఆధ్వర్యంలో నడపబడుచున్న శాంతా కళ్యాణ్ అనురాగనిలయం చిన్నారులకు మరియు సి.వి. నాగజ్యోతి ఆనంద నిలయం వృద్ధులకు ఆశ్రమ నిర్వహణ కు గాను కిరాణా సామగ్రి అందజేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ పి. జగన్మోహన్ రావు గారు మరియు కమిటీ సభ్యులు, దాతలను అభినందించా రు.

## ఖరగ్ పూర్ లో ఐక్యవేదిక సభ్యుని రక్తదానం



మినీ-ఇండియా పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లోని అనేక ప్రాంతాల్లో, దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కొన్ని క్లబ్‌లు రక్తదాన శిబిరాలను నిర్వహించాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్వహించిన శిబిరంలో మన శిష్టకరణం కమ్యూనిటీకి చెందిన శ్రీ అంపోలం రాజేష్ కుమార్ రక్తదానం చేశారు, ఇందులో రాజేష్ గారి భార్య శ్రీమతి. అంపోలం సరిత గారు కూడా ఉన్నారు. మెడికల్ టెక్నాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు.



# ఆలంబన క్షేత్రం

## మొట్ట మొదటి స్కాలర్‌షిప్ చెల్లింపు




చి. డబ్బీరు తర్సీత్, విజయనగరం జిల్లా, పెందమజ్జిపాలెం గ్రామానికి చెందిన శ్రీ డబ్బీరు శ్రీధర్ పట్నాయక్ కుమారుడు, శిష్టకరణం ఐక్యవేదిక వ్యవస్థాపక సభ్యులు శ్రీ కరకవలస రవి కుటుంబం స్పాన్సర్ చేసిన "శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్ & శ్రీమతి కరకవలస నవనీతం" స్కాలర్ షిప్ కింద మొట్ట మొదటి చెల్లింపు అందుకున్నాడు. అతనికి మంచి భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.




## దివ్యాంగుల కు సోషల్ మీడియా క్లబ్ వితరణ



విశాఖపట్నం నగరానికి చెందిన దివ్యాంగుల సేవా సంఘం సభ్యులకు సోషల్ మీడియా ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని నూతన వస్త్రాలను బహూకరించారు. సోషల్ మీడియా స్టేట్ ఛైర్మన్ సన్ మూర్తి చేతుల మీదుగా సురేష్ మీనన్, తిరుపతి, పండా, కార్తీక్, రామరాజులకు ఈ నూతన వస్త్రాలను మద్దిలపాలెం సమీపంలో కళాభారతి వద్ద అందించారు. ఈ సందర్భంగా సన్ మూర్తి మాట్లాడుతూ సమాజంలో బలహీనవర్గాలకు సేవా కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా వాళ్ల మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్రిచ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తిలక్ పట్నాయక్ కూడా పాల్గొన్నారు

## 9 వ ఈవెంట్ - శిష్టకరష్ణ హెల్పింగ్ హాండ్స్ ద్వారా సహాయ పడుదాం...

శ్రీ కుప్పిలి నరేంద్ర రావు పట్నాయిక్ (9705651497), శ్రీకాకుళం , 21 ఆగస్టు 2021 నుండి మోకాళ్ల నొప్పుల కారణంగా నరాలు (స్పాండిలైటిస్) స్తంభించిపోవడం వల్ల, నిలబడలేక మంచం పట్టారు. అతని డ్యూటీకి హాజరు కాలేక ఉద్యోగానికి రాజీనామా చేసారు. ఆయన పూర్తిగా మంచాన పడిపోవడంతో వారి భార్య కూడా తనని చూసుకోవడానికి తన ఉద్యోగానికి రాజీనామా చేయవలసి వచ్చింది. పిల్లలు లేరు. అద్దె ఇంటిలో నివాసముంటున్నారు. కావున మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూప్ నుండి ఎంతోకొంత సహాయం అందించాలని మీ ముందుకు తీసుకువస్తున్నాము. దాతలు హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ శ్రీ పక్కి ఉమామహేశ్వర్ రావు (9392234863) కి ఫోన్ పే చేయగలరు. సేకరించిన అమౌంట్ అందరి సమక్షంలో వారికి అందచేసి ఈవెంట్-9 క్లోజ్ చేస్తారు. సహాయం అందించినట్లయితే ఒక కుటుంబానికి చేయూత నిచ్చేవాళ్ళం అవుతాము.

## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థుల ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట –తెలంగాణ

## శ్రీ డీవీ కృష్ణారావు గారి అమ్మగారి పేరు మీద స్కాలర్షిప్స్

శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ డీవీ కృష్ణారావు గారి మాతృమూర్తి దివంగత శ్రీమతి శకుంతలమ్మ గారి సంస్మరణ సభ ను ఈనెల 9 వ తేది ఆదివారం చందానగర్ ఫ్రెండ్స్ కాలనీలోని శ్రీ సాయి ప్రకాష్ నిలయం లో నిర్వహించటం జరిగింది. శిష్ట కరణ సంక్షేమ సంఘం హైదరాబాద్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బర్లి విజయ్ కుమార్ అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ ప్రముఖులు, పెద్దలు మాట్లాడుతూ స్వర్గీయ శకుంతలమ్మ గారి సేవలను కొనియాడారు. జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారి వంటి గొప్ప నాయకుడిని మన జాతికి అందించిన మాతృమూర్తి శకుంతలమ్మ గారిని కీర్తించారు. ఈ సందర్భంగా శ్రీ డీవీ కృష్ణారావు గారు మాట్లాడుతూ, తన మాతృ మూర్తి స్వర్గీయ శకుంతలమ్మ గారి స్మారకార్థం మన శిష్ట కరణ సామాజిక వర్గంలో ఉన్న నిరు పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థినీ, విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సాయంగా స్కాలర్ షిప్ లను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా తన సొంత గ్రామమైన జలుమూరులో శ్మశాన వాటిక నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో శిష్ట కరణ సంక్షేమ సంఘం నాయకులు, సంఘం అధ్యక్షులు శ్రీ డీవీ కృష్ణారావు గారు, సర్వశ్రీ ప్రధాన కార్యదర్శి బర్లి విజయ్ కుమార్, కోశాధికారి ఉరిటి పార్వతీశ్వర రావు, ఎస్ వీ రావు, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు, ఉపాధ్యక్షులు హరగోపాల్, శేషగిరిరావు గారు, సలహాదారులు పార్థసారధి, డబ్బీరు రమణ మూర్తి,,ఐక్యవేదిక తరుపున , శిష్ట కరణ లేఖ పత్రిక ప్రధాన సంపాదకులు జే వి చంద్రబాబు, మహిళా కార్యదర్శి శ్రీమతి సత్యలక్ష్మీ, ప్రకాశరావు, కొట్టక్కి వెంకటేశ్వరరావు, చాముండేశ్వరి, బిటీ రమేష్, ఆనందరావు, జగదేవ్, రవికుమార్ పట్నాయక్, శంకర్




పట్నాయక్ గారు, ప్రతాప్ రాజ్, జయశ్రీ, సంతోష్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

*- మోటూరి నారాయణరావు*

## ఓబిసి విచారణ – మా ఢిల్లీ అనుభవాలు

సరిగ్గా డిసెంబర్ 17న ఎన్ సీ బీ సీ నుంచి మన శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారికి వర్తమానం వచ్చింది. ఈ నెల 22 న శిష్టకరణ సామాజిక వర్గం తెలంగాణ ప్రతినిధులుగా హియరింగ్ కు హాజరు కావాలని దాని సారాంశం. ఆ సందేశాన్ని అందుకున్నదే తడవుగా ప్రయాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర కమిటీ లో దాదాపు 33మంది గౌరవ సభ్యులు ఉన్నా, కొన్ని వ్యక్తిగత కారణాలతో ఎవరికీ వీలుపడలేదు. ఇక అందరి ఆశీస్సులతో నేనూ, శ్రీ డీవీ కృష్ణారావు గారు ఇద్దరమే ఢిల్లీకి వెళ్లేందుకు ఫ్లైయిట్ బుక్ చేసుకున్నాం, వచ్చేటప్పుడు ఢిల్లీ నుంచి ఆగ్రా కు వెళ్లి అక్కడ నుంచి ఫలక్ నుమా ట్రెయిన్ లో హైదరాబాద్ కు వచ్చేందుకు నా పట్టుమీద మా పయనాన్ని ప్లాన్ చేసుకున్నాం. ఇక నేనూ, మన శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్, శ్రీ డీవీ కృష్ణారావు గారు 20 వ తేది తెల్లవారుజామున 3 గంటలకే లేచి 5గంటలకు చందానగర్ లోని మన శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారి నివాసం నుంచి ఢిల్లీకి పయనమయ్యాము. తెల్లవారుజామున జర్నీ కావటం కొంచెం ఇబ్బంది గా అనిపించింది. సరిగ్గా 9:15: నిమిషాలకు ఫ్లయిట్ ఢిల్లీ లో ల్యాండ్ అయ్యింది. ఢిల్లీ ఎయిర్ పోర్ట్ మొత్తం దట్టమైన పొగ మంచులో కప్పినట్టుంది. చలి తీవ్రత అధికంగా ఉంది. మేము ఎయిర్ పోర్ట్ నుంచి దిగి కాలి నడకన బయటకు వచ్చి ఢిల్లీ ఎక్స్ ప్రెస్ మెట్రో స్టేషన్ కు బస్ ద్వారా చేరుకున్నాం. ఢిల్లీ మెట్రో రైలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అబ్బురపరచింది. ఎక్స్ ప్రెస్ ఎయిర్ పోర్ట్ మెట్రో స్టేషన్ నుంచి శివాజీ స్టేడియం కు చేరుకున్నాం. మమ్మల్ని ఢిల్లీ లో ఓ కేంద్ర ప్రభుత్వ సంస్థలో అగ్రశ్రేణి ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీ భరత్ పట్నాయక్ గారు రిసీవ్ చేసుకున్నారు. వారి వాహనంలోనే ఆ రోజంతా మమ్మల్ని ఢిల్లీ లో మన కుల గళాన్ని ఎన్ సీబీసీ కి వినిపించే క్రతువులో ఆయన మాతో గడపటానికి నిశ్చయించుకున్నారు. మాకు మన కుల దైవం చిత్రగుప్త దేవాలయం దగ్గరలోని చిత్రగుప్త రోడ్ లో ఉన్న లెజెండ్ హోటల్ లో బస ఏర్పాటు చేశారు. శ్రీ కృష్ణారావు గారు నేను ఓ అరగంట హోటల్ వద్దనే భరత్ గారితో ఎన్ సీ బీసి హియరింగ్ గురించి కమిషన్ ముందు మనం ఏం మాట్లాడాలో, మన వాదనను ఎలా ప్రజెంట్ చేయాలో పలు అంశాలపై చర్చించుకోవటం, జరిగింది. మనం తయారు చేసిన సమగ్రమైన రిపోర్ట్ ను ఎన్ సీ బీసి కమిషన్ సభ్యులందరికీ ఇచ్చేందుకు ఫైళ్లను సిద్ధం చేసుకున్నాం. వాస్తవానికి మన అదృష్టం ఏమిటంటే తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శ్రీ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు గారు, ఎన్ సీ బీసి కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారికి మనం అత్యంత సన్నిహితంగా ఉండటం వల్ల ఎన్ సీ బీసి కమిషన్ హియరింగ్ లో ఏం అంశాలపై చర్చించాలో, ప్రధానమైన అంశాల ప్రస్తావన, వాటిని ఆధారాలతోనూ, గణాంకాలతో సహా సమగ్రంగా రిపోర్ట్ తయారు చేసుకోవడానికి వీలుపడింది. ఆ కీలకమైన సమాచారాన్ని సేకరించడానికి మన కుల పెద్దలు చేసిన కృషి అమోఘం. సమయం సరిగ్గా 11:30 అవుతోంది. శ్రీ డీవీ కృష్ణారావు గారు, నేనూ ఎన్ సీబీసీ కార్యాలయానికి వెళ్లేందుకు సిద్ధమయ్యాం. భరత్ గారికి అర్జంట్ ఫోన్ కాల్ రావటంతో ఆయన వారి ఆఫీస్ వద్ద దిగి మమ్మల్ని ఎన్ సీ బీసి కమిషన్ కార్యాలయానికి చేర్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు గారు, ఏవి నాగార్జున పట్నాయక్ గారు, జయబాబు గారు, సింహగిరి గారు ఢిల్లీకి చేరుకున్నారని తెలిసింది. ఎన్ సీ బీసి కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారి ఛాంబర్ లో వారు శ్రీ తల్లోజు ఆచారి గారి కోసం నిరీక్షిస్తున్నారు. అప్పటికే శ్రీ తల్లోజు గారు ఇంకా తెలంగాణ లోనే ఉన్నారని, 22న వస్తారని. మాకు వారి పీఏ ద్వారా సమాచారం వచ్చింది. మేము శ్రీ తల్లోజు ఆచారి గారి ఛాంబర్ కు వెళ్లగానే మాకు దర్శనమిచ్చిన ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణ నాయకులను చూసి నాకైతే ఆశ్చర్యం కలిగింది. వారిని కలుసుకుని తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణాలకే ఎన్ సీ బీసి కమిషన్ నుంచి లేఖ రావటం వెనుక వాస్తవాలను వారికి తెలియజేయటం జరిగింది.

అయినా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఐక్యంగా, ఉమ్మడి ప్రయోజనాల కోసమే మన జాతీయ శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారి నేతృత్వంలో పనిచేస్తున్నాము, కాబట్టి ఎన్ సీ బీసీ కమిషన్ ముందు మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీతో కలిసి "ఛలో ఢిల్లీ ఫర్ ఓబిసి" స్లొగన్ తో మనందరి కుల గళాన్ని గట్టిగా సంధించాం. మన ఐక్యతా రాగాన్ని సున్నితంగా వినిపించాం. మనమంతా ఒకే ఆశయం కోసం పనిచేస్తున్నామని, మన ముందున్న లక్ష్యం ఓబీసీ సాధన అనే యజ్ఞం కోసం ఢిల్లీ గడ్డపై అడుగుపెట్టిన సంగతిని అందరం మననం చేసుకున్నాం.

(సశేషం... తరువాతి భాగం వచ్చే సంచికలో...)

*- మోటూరి నారాయణరావు*

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## శిష్టకరణ ఆత్మీయసదస్సు

శ్రీకాకుళం పట్టణంలోని సన్ రైజ్ ఫంక్షన్ హాల్ లో 6-1-2022 నాడు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగిన శిష్టకరణ ఆత్మీయ రాష్ట్రస్థాయి సదస్సులో బీసీ కమీషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్ గారు, ఏపీ శిష్టకరణ కార్పొరేషన్ సభ్యులు శ్రీ సదాశివుని కృష్ణగారు, జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ బలివాడ మల్లేశ్వరావుగారు, శ్రీ ఇప్పిలి జగన్నాధ రావ్ గారు తదితరులు ప్రసంగిస్తూ శిష్టకరణాలఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఓబీసీ సాధనకు కృషి చేస్తున్న నాయకులను అభినందించారు

కార్యక్రమంలో భాగంగా బాలాత్రిపురసుందరి అమ్మవారి ఉపాసకులు శ్రీ కపిలానందగిరి స్వామీజీ గారు ఓబిసిసాధన ప్రయత్నాలపై తయారుచేసిన చక్కని సమాచారపత్రికను వేదికపై ఆవిష్కరించారు. తదుపరి స్వామీజీ గారిని, ఏవిజె కుటుంబసభ్యులు శ్రీమతి లీలావతిగారిని, డా. స్వాతివాసంతి, డా. అన్వేష్ దంపతులను, శ్రీ కృష్ణార్జున దంపతులను ఘనంగా సన్మానించారు. జబర్దస్త్ ఆర్టిస్టు మేజిక్ సాగర్ గారి ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది. శిష్టకరణ ఐక్యవేదిక మరియు లేఖ బృందసభ్యులను ఘనంగా సత్కరించారు. కలంస్నేహితులు బృందసభ్యులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశాఖ శిష్టకరణ సేవాసంఘం - కంచరపాలెం శ్రీ బలివాడ హరిబాబుగారి బృందం మరియు శ్రీ బలివాడ అప్పలనరసయ్య గారిబృందం చే శిష్టకరణ వివాహ పరిచయవేదిక ఏర్పాటుచేయబడినది. సుమారు ఒక వందమంది వరకు తమ వివరాలు నమోదుచేసుకున్నారు. అందరికి వధూవరుల లిస్టు పుస్తకాలు మరియు 2022 కేలండరు ఉచితంగా పంపిణీచేశారు.

14 సంవత్సరముల క్రితం 6-1-2008 న శ్రీకాకుళంలో భారీఎత్తున జరిగిన శిష్టకరణ ర్యాలీ, గర్జన మహాసభ అయినదానికి గుర్తుగా ఈ సభను నిర్వహించారు.





## కీ.శే. దాసుబాబుగారి ప్రధమవర్ధంతి - ఆధ్యాత్మిక సభ

6-1-2022 గురువారంనాడు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టణంలోని సన్ రైజ్ కన్వెన్షన్ హాల్లో కీ.శే దాసుబాబు గారి ప్రధమ వర్ధంతి కార్యక్రమం జరిగినది.



ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద విధినిర్వహణలో స్వర్గీయ డబ్బీరు కామేశ్వరదాసు బాబు సేవలు చిరస్మరణీయమైనవని రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ పోలుమహంతి జగన్మోహన్ రావ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దాసుబాబు సేవలపట్ల అంకితభావాన్ని గుర్తుచేశారు. శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు దాసుబాబు ప్రత్యేకతను చాటిచెపుతూ వారి సేవాభావాన్ని తెలుపుతూ రచించిన పత్రాన్ని సభలో చదివి వినిపించారు. మాజీ కేంద్రమంత్రి శ్రీమతి కిల్లి కృపారాణి దంపతులు, మాజీ మంత్రి శ్రీ గుండ అప్పలసూర్యనాయణగారు, కళింగ కోమటి కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ అంధవరపు సూరిబాబుగారు, ఆలిండియా బీసీ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాసు )గారు, డాక్టర్ బి శ్రీనివాస్ పట్నాయక్ గారు శ్రీ జయబాబుగారు, శ్రీ సదాశివుని కృష్ణగారు తదితరులు దాసుబాబుగారి సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

ఈ స్పెక్ట్రమ్ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముందుగా దైవభక్తి గీతాలు గాయకులు శ్రీ డబ్బీరు గోవిందరావుగారు, శాంతారావుగారు పలువురు మహిళా గాయనీమణులు తదితరులు గానంచేశారు. నాట్యగురువు శ్రీ రఘుపాత్రుని శ్రీకాంత్ గారి పర్యవేక్షణలో దైవభక్తి గీతాలకు చక్కని కూచిపూడి నృత్యాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి బ్రహ్మకుమారీస్ వారి ఆధ్యాత్మికప్రసంగం కొద్దినిమిషాలు ధ్యానం చేయడంజరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లానలుమూలలనుంచి వివిధ సామాజికవర్గాలకు చెందిన సుమారు 1000 మందికిపైగా దాసుబాబుగారి అభిమానులు హాజరయి శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీ బెలగాం రామశంకర్ గారి విగ్రహావిష్కరణ

10-1-2022 నాడు పార్వతీపురం పట్టణంలో శిష్టకరణ ప్రముఖులు శ్రీ బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు) గారి తండ్రిగారైన స్వర్గీయ బెలగాం రామశంకరరావు గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీమతి పుష్ప శ్రీవాణిగారు మరియు గౌరవ విజయనగరం జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశీను) గారు హాజరయి విగ్రహానికి పూలమాలతో అలంకరించారు.

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు, శిష్టకరణం కార్పొరేషన్ డైరక్టరు శ్రీ సదాశివుని కృష్ణగారు, శ్రీ మురహరిరావు సింహగిరిపట్నాయక్ గారు, ఉపాధ్యక్షులు శ్రీ బగ్గాం సుధాకర్ పట్నాయక్ గారు, పార్వతీపురం శిష్టకరణసంఘం సభ్యులు, విజయనగరం జిల్లా శిష్టకరణసంఘం మరియు ఇతర ప్రాంతాల శిష్టకరణసంఘ నాయకులు, సభ్యులు హాజరయి విగ్రహానికి పుష్పమాలాలంకృతులనుచేశారు. శ్రీ బెలగాం జయబాబుగారు మరియు శ్రీమతి బెలగాం కరుణ గారు వారి కుటుంబసభ్యులు మరియు పార్వతీపురం పట్టణ ప్రముఖులు అందరూ హాజరయి నివాళులర్పించి పూలమాలతో అలంకరించారు. తదుపరి పార్వతీపురం పట్టణంలో అన్ని వార్డులలోఉన్న మన శిష్టకరణాలకుటుంబాలకు నిత్యావసరవస్తువులు, నూతన వస్త్రాలను శ్రీ జయబాబుగారు అందజేశారు.

తదుపరి గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీమతి పుష్పశ్రీవాణిగారిని మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు, శ్రీ జయబాబుగారు, శ్రీ సదాశివుని కృష్ణగారు మరియు శ్రీసుధాకర్ పట్నాయక్ గార్లు తదితరులు కలిసి శిష్టకరణ ఓబిసిలో చేర్పించడంగురించి తమవంతు సాయంచేయవలసినదిగా కోరారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## రైల్వే సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

09-01-2022 ఆదివారం జరిగిన AGMలో విశాఖపట్నంలోని శిష్టకరణం రైల్వే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (SKREWA) ఆఫీస్ బేరర్లను ఎన్నుకోవడంతో కార్యనిర్వాహక సంఘం ఏర్పడింది.

అధ్యక్షులు: శ్రీ కె. లక్ష్మణ్ రావు

వర్కింగ్ ప్రెసిడెంట్: శ్రీ డి.వి.ఎస్. ప్రసాద్

ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. బాలాజీ విఠల్

అదనపు ప్రధాన కార్యదర్శి: శ్రీ జె. విజయ్ గోపాల్ పట్నాయక్

ఆర్గనైజింగ్ సెక్రటరీ: శ్రీ ఆర్.ఎస్.ఎన్. పట్నాయక్

కోశాధికారి: శ్రీ వి.వి. గిరి

అదనపు కోశాధికారి: శ్రీ ఎం. శ్యామ మూర్తి పట్నాయక్



## ప్రజా తార క్యాలెండరు ఆవిష్కరణ

నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే ప్రజాతార పత్రికను ఆదరిస్తున్నపాఠకులకు, ప్రకటన కర్తలకు శుభాకాంక్షలు. ప్రతి ఏటా పాఠకుల అభిరుచి మేరకు విడుదల చేసే క్యాలెండర్ 2022ను ఈ ఏడాది కూడా దిగ్విజయంగా విడుదల చేయడం జరిగింది. 2022 ప్రజాతార క్యాలెండర్‌ను ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూష శశిధర్ పట్నాయక్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ అధ్యక్షులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది శ్రీ ఎస్ ఎన్ కె మహంతి గారు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందని ఎడిటర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రజాతార మరియు అధిష్టానమ్ న్యూస్ తెలుగు డైలీ, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ యువశక్తి అధ్యక్షులు వప్పంగి నాగేంద్ర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిష్టానమ్ న్యూస్ తెలుగు డైలీ ఎడిషన్ ఇంచార్జీ వప్పంగి సరళ పట్నాయక్, హరనాద్ గారు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కూర్మన్నపాలెం సమావేశం

దక్షిణ భారత హిందీ ప్రచార కమిటీ కార్యదర్శిగా నియమితులైన ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్‌ను కూర్మన్నపాలెం శిష్ట కరణం అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉక్కు మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ శ్రీనివాస్ సేవలు ఎనలేనివన్నారు. శిష్ట కరణాలను ఓబీసీ జాబితాలో చేర్పించేందుకు తన సహకారం ఉంటుందన్నారు.

కార్యక్రమంలో కూర్మన్నపాలెం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గంగవరం గోపి, డి. సత్యారావు, శివాజీ పట్నాయక్, కె. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీమతి కీర్తి పట్నాయక్ కు గంట్యాడ సంఘం సన్మానం

శ్రీమతి కీర్తి పట్నాయక్ కు, శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా కష్టకాలంలో విజయనగరం జిల్లా గంట్యాడ మండలంలో వున్న పేద శిష్టకరణం కుల బంధువులకు సంస్థ తరుపున సహాయసహకారాలు విశాఖపట్నం నుంచి వెళ్లి అందించినందుకు, గంట్యాడ మండలం వాస్తవ్యులు కుల సంఘాల అధ్యక్షులు, విజయనగరం జిల్లా గౌరవ అధ్యక్షులు, శ్రీ గౌరీశ్వరావు, అధ్యక్షులు మానాపురం రమేష్, ఉపాధ్యక్షులు బగ్గం జోగారావు, ప్రధాన కార్యదర్శి మాణాపురం మురళీధర్ పట్నాయక్, సెక్రటరి ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ రత్నాజీరావు, కోశాధికారి బగ్గం శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు మాణాపురం శ్రీరామమూర్తి, జిల్లా గౌరవ ఆర్గనైజింగ్ సలహా అధ్యక్షులు శ్రీ డబ్బీరు నాగరాజు, శ్రీ వేణుగోపాల్ గారు ఉదయం 8 గంటలకు మురళీనగర్ బ్యాంకు కాలనీలో ఉన్న వారి నివాసంకు వచ్చి ఘనంగా సత్కరించారు. వారి నాన్నగారు శ్రీ కుప్పిలి త్రినాథరావు పట్నాయక్ గారు పేరు మీద చేస్తున్న పేదలకోసం కులం కోసం కార్యక్రమాలకు అభినందనలు తెలిపి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, మెమెంటో విజయనగరం జిల్లా గంట్యాడ మండలం తరుపున అందజేశారు. వారి నాన్నగారి స్థానం లో పెద్దనాన్న గారు శ్రీ గొడబ లోకమోహనురావు పట్నాయక్ గారికి కూడా ఘనంగా సన్మానించారు.



## నీలమణి దుర్గమ్మ కి విలువైన కానుకల బహూకరణ

హిరమండలం మేజర్ పంచాయతీ లోని పెద్ద కోరాడ వీధి వద్ద వెలసిన పాతపట్నం నీలమణి దుర్గా దేవి అమ్మవారికి బ్యారేజి సెంటర్ కి చెందిన ఆర్ గోవింద పట్నాయక్ (వంశధార డిపార్ట్మెంట్) దంపతులు సుమారు తొంభై వల రూపాయలు విలువైన కాసుల పేర్లను కానుకగా ఇచ్చారు. అమ్మవారికి హారం చేయించి ఇవ్వడం మా పూర్వ జన్మ సుకృతం, అని గోవింద పట్నాయక్ తెలిపారు. అనంతరం అమ్మవారికి పట్టుచీర సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈకార్యక్రమంలో అర్చకులు బృందావన్ పండా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## మదనాపురం లో సంక్రాతి కానుకల పంపిణి

శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం మదనపురం పంచాయతీలో రాష్ట్ర శిష్ట కరణసంఘ అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి ఆధ్వర్యంలో గ్రామ దేవత పాల పోలమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు సుమారు లక్ష రూపాయలు విరాళంగా సేకరించారు.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పోలు మహంతి జగన్మోహన్ రావు గారిని శ్రీకాకుళం ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈ సందర్భంగా కీ. శే . పోలు మహంతి సత్యనారాయణ, లలితా బాయ్ పట్నాయక్ల జ్ఞాపకార్థం సుమారు లక్ష రూపాయల దుప్పట్లు, బట్టలు గిరిజన గ్రామ పేదలకు అందజేశారు.

ప్రతి యేటా ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కరోనా కారణంగా ఆశించిన రీతిలో జరుపలేక పోయమని రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు ఉమామహేశ్వర రావు గారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఆత్మనిర్భర్ భారత్-యువత నైపుణ్యం-సెమినార్

26/01/22 చోడవరం వివేకానంద డిగ్రీ కాలేజ్ లో భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం, వైజాగ్ జిల్లా కోఆర్డినేటరు ఉమా మహేశ్వర రావు గారి అధ్యక్షతన & ఆధ్వర్యంలో ఆత్మ నిర్భార్ భారత్ తో యువత వృత్తి నైపుణ్యం... ఉపాధిపై జరిగిన సెమినార్. యువత వ్యక్తిత్వ వికాసాన్ని కలిగి ఉంటే నైపుణ్యాలు, సామర్థ్యాలు సునాయాసంగా పెంపొందించు కోవొచ్చు. స్టూడెంట్స్ చెప్పిన విధయాన్ని చెప్పి నట్టు ఆచరిస్తే విజయం వారి వశం అవుతుంది, అన్నారు శ్రీ డబ్బీరు సత్యప్రసాద్. ఆర్కే ప్రసాద్ మాట్లాడుతు స్వదేశీ మేక్ ఇన్ ఇండియా, స్వశక్తి, స్వయం చోదకత్వం, స్థానిక వనరులు, సామర్థ్యాలు, నైపుణ్యం తో గ్రామీణ భారతావని పునర్జీవింప జేయాలి అని తెలిపారు. ఈ సందర్భముగా ఆయనను సన్మానించారు. కాలేజీ ఫాకల్టీ విద్యార్థిలు పాల్గొన్నారు.






## శ్రీ వెంకయ్య నాయుడుకు ఓ.బి.సి డైరీ

18-1-2022 సోమవారంనాడు విజయవాడ విచ్చేసి స్వర్ణభారతి ట్రస్టు కార్యక్రమాలలో పాల్గొన్న గౌరవనీయ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారిని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘం ప్రథమ ఉపాధ్యక్షులు మరియు కృష్ణాజిల్లా శిష్టకరణం సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ పట్నాయక్ గారు బిజేపి ఓబిసి మోర్చా నాయకులుగా ఉంటూ ప్రచురించిన ఓబిసి డైరీ 2022 ను శ్రీ వెంకయ్యనాయుడు గారికి అందించి వారి నుంచి ప్రశంసలు అందుకున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.



## మీజోరం గవర్నర్ తో శ్రీమతి పావని

స్వామి వివేకానంద 159 జయంతి సందర్భంగా కోవిడ్ వారియర్స్ సన్మానం, దివ్యంగులకు రగ్గుల పంపిణీ వంటి పలుసేవా కార్యక్రమాల్లో మీజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు గారు, వారితోపాటు శిష్టకలణ మహిళా నాయకురాలు శ్రీమతి కూరాడ పావని గారు కూడా పాల్గొన్నారు.



## తిరుపతి కరణాల కార్యక్రమం

తైపూసం సందర్భంగా చిత్రగుప్త స్వామికి మరియు జ్యోతి రామలింగస్వామి కి అభిషేకము పూజ మరియు అన్నదానం నిర్వహించిన తిరుపతి కరుణీగర్ అభ్యుదయ సంఘం వారిని, కరణం యూత్ ప్రెసిడెంట్ అవిలాల శ్రీధర్ సన్మానించారు.

బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహించి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందున మరియు యువతకు మార్గదర్శకంగా నిలబడుతున్న పెద్దలను సన్మానించడం ఆనందంగా ఉందని అవిలాల శ్రీధర్ తెలిపారు.

తరువాత రుయా హాస్పిటల్ దగ్గర ఉన్న పేద ప్రజలకు సాంబార్ అన్నం, పెరుగు అన్నం వితరణ చేశారు.



## పెద్దపాలెం సుబ్బయ్య గారిని సన్మానించిన శ్రీ అవిలాల

దేవాదాయ శాఖలో ఉన్న పురాతనమైన ఆలయం అయిన, నెల్లూరు జిల్లా, కృష్ణపట్నం కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి మరియు వేణుగోపాల స్వామి దేవస్థానము కు చైర్మన్ గా నియమితులైన పెద్దపాలెం సుబ్బయ్య గారిని, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ కాయస్థ యువత అధ్యక్షులు మరియు కరణం యూత్ అధ్యక్షులుశ్రీ అవిలాల శ్రీధర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం లో ఉన్న కరణం కులస్తులకు దక్కిన గొప్ప అవకాశం ఇది అని ఇలాగే అన్ని ప్రాంతాల్లో ఉన్న కరణం, శిష్ట కరణం కులస్తులు అందరూ ముందుకు రావాలని ఆశించారు. కరణం, శిష్ట కరణం కులాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని ఇచ్చిన ప్రభుత్వం వారికి మరియు దేవాదాయ శాఖ వారికి ధన్యవాదాలు తెలిపారు.




## కాణిపాకం, తిరుచానూరు, అవిలాల లో శ్రీ అవిలాల

శ్రీ అవిలాల శ్రీధర్ చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయక ఆస్థాన మండపంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు "మన సంస్కృతి కళా సంస్థ" తిరుపతి వారి ఆధ్వర్యంలో 108 భక్తి గీతాలు పండుగ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ మండలి కమిటీ చైర్మన్ జె. మోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

మరో కార్యక్రమంలో, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తిరుచానూరు నక్కల కాలనీ యందు 150 దుప్పట్లు పంపిణీ చేసిన భారత్ వికాస్ పరిషత్ తిరుపతి డివిజన్ కార్యదర్శి అవిలాల శ్రీధర్.

కరోనా ను సైతం లెక్కచేయకుండా పోరాటయోధుల వలె తమ వృత్తిని నిర్వర్తించిన అవిలాల పంచాయతీ వర్కర్స్ ను, వారి సేవలను గుర్తించి వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ చలికాలం అందరినీ బాధిస్తున్న కారణంగా వర్కర్స్ కు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. శ్రీ అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు.






# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్ గఢ్

## సిజిఎస్ కెఎ నిర్వహించిన మన నోములు మన వ్రతాలు

AIPSKA ద్వారా 6 డిసెంబర్ 2020న నిర్వహించబడిన మన నోములు మన వ్రతాలు (మన సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేసే MNMV ఆన్‌లైన్ ఈవెంట్) ఆన్లైన్లో ఇలాంటి వాటిలో మొదటిది. 10 మే, 2012న రాయ్‌పూర్‌లో CGSKA నిర్వహించిన మొదటి జాతీయ మహిళా కాన్ఫరెన్స్‌లో ఈ సచేతన ఈవెంట్ భౌతికంగా ప్రదర్శించబడింది, ఆ థీమ్ మరియు సిద్ధాంతాన్ని అత్యంత సృజనాత్మకంగా, వినోదాత్మకంగా మరియు విద్యాపరంగా ప్రదర్శించబడింది. క్రియాశీల ప్రేక్షకులను గ్రూపులుగా ఏర్పాటు చేసి, తాంబోలం, కర్పూరం, చందనం, అక్షింతలు మొదలైన ట్యాగ్ పేర్లతో ట్యాగ్ చేయబడ్డారు. ప్రతి గ్రూపుకి లాటరీ ద్వారా నోము/వ్రతం కేటాయించబడింది. గ్రూపు ప్రతినిధులతో పాటు, వారి సంబంధిత విషయాలను చర్చించడానికి సూచనలు మరియు సమయ పరిమితి ఇవ్వబడింది. ప్రతి గ్రూపు ప్రదర్శన ప్రశంసలతో విశ్లేషించబడి, తదనుగుణంగా సలహా ఇవ్వబడింది. సానుకూల సూచనలు, అవసరాన్ని బట్టి సంస్కరణలు సూచించబడ్డాయి. పోలేరమ్మ నోము కథ, అజ్ఞాని మరియు మూర్ఖురాలు ఐన తల్లి తన అత్తగారి సూచనలను పాటించలక తన ఏడుగురు పిల్లలను కోల్పోయే కథ, నాటకీకరించబడి. అంతిమంగా, పోలేరమ్మ దేవి సానుభూతితో ఆమె తన మూర్ఖత్వాన్ని గ్రహించి, తన తప్పులకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరేలా చేసింది. తత్ఫలితంగా, ఆమె ఏడుగురు పిల్లలను రక్షించబడి, ఆ జంట వివేకముగా మరియు సంతోషంగా జీవించడం నేర్చుకున్నారు. ఇక్కడ మనం నేర్చుకున్న పాఠం ఏమిటంటే, మన పెద్దలు సూచించిన ఆచారాలు మరియు సంప్రదాయాలు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపడానికి జ్ఞానం మరియు తర్కం ద్వారా ఆధ్యాత్మికత వైపు నడిపిస్తాయి. ఈ రకమైన సంఘటనలు ఆసక్తిగల ప్రేక్షకులను మాత్రమే కాకుండా పాల్గొనేవారిని కూడా ఉత్సాహపరుస్తాయి, ఎందుకంటే ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించడానికి మూలాంశాలు సంస్కృతిని తరువాతి తరానికి బదిలీ చేస్తాయి.


శ్రీ విఘ్నేశ్వర వ్రతం


శ్రీ వరలక్ష్మీ వ్రతం


పోలేరమ్మ నోము



కుం కుం పూజ



లలితాసహస్రనామ పారాయణం

# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్ గఢ్

## తిలక్ భారతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవం












## శ్రీమతి ఆర్తి పట్నాయక్ లిఖతములు...



# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## 'వనిత - వేదిక'- కొత్త వాట్సప్ గ్రూప్

డిసెంబర్ 2021 30న మరో కొత్త వాట్సప్ గ్రూపును ప్రారంభించినందుకు ఏఐపిఎస్ కెఎ కు 'లేఖ' అభినందనలు. ఎఐపిఎస్ కెఎ ప్రధాన కార్యదర్శి శ్రీ హరి మోహన్ పాత్రో ఈ క్రింది పోస్ట్ ను వాట్సప్ గ్రూప్ ద్వారా ముందుగా సర్క్యులేట్ చేశారు:

"లేడీస్ కోసం స్పెల్ బౌండ్ న్యూస్"

ఎఐపిఎస్ కెఎ త్వరలో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూపును ప్రారంభిస్తోంది. *వనిత వేదిక* అనే పేరుతో శిష్టకరణం మహిళల కోసం, శ్రీమతి బెహెరా రష్మీ పట్నాయక్, శ్రీమతి సుమన్ వి. పట్నాయక్, శ్రీమతి . పక్కి రాగచంద్రిక, శ్రీమతి మంత్రి సంధ్యా రాజ్, శ్రీమతి బలివాడ మాధవి, శ్రీమతి ఆర్. వీణవాని, శ్రీమతి డి. అనురాధ, శ్రీమతి డబ్బీరు లత, టెక్నికల్ లీడ్ శ్రీ బెహరా శశాంక్ పట్నాయక్ తో కూడిన నిపుణుల బృందం నిర్వహిస్తుంది.

ఈ అద్భుతమైన ప్లాట్ ఫారమ్ లో వంట, పెయింటింగ్స్, హౌస్ కీపింగ్, డెకరేషన్లు, పాటలు, సంగీతం, నృత్యాలు, పిల్లల పెంపకం టెక్నిక్ లు, ఆన్ లైన్ కిట్టి పార్టీలు, పూజలు, పండుగలు, డ్రాయింగ్ లు, అల్లిక, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, క్విజ్, పజిల్స్, పోటీలు మొదలైనవి ఉంటాయి.

ఈ గొప్ప వనిత వేదిక కుటుంబంలో సభ్యులిగా ఉండి, మీ జీవితంలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించండి. మీ వైపు నుంచి చేరుకోగల టీమ్ సభ్యుల్లో ఎవరితోనైనా మీ పేర్లను రిజిస్టర్ చేసుకోండి. ఈ వాట్సప్ గ్రూపును డ్రైవ్ చేయడం కొరకు టీమ్ ఒక ప్రత్యేక ఆపరేషన్ మోడ్ ని ఏర్పరచడం జరుగుతుంది.

త్వరలో ప్రారంభించబోయే ఈ వనిత వేదిక కోసం దయచేసి వేచి ఉండండి.

- హరి మోహన్ పాత్రో

ప్రధాన కార్యదర్శి - ఎఐపిఎస్ కెఎ

## వనిత - వేదికలో పండుగ వేడుకలు

ఎఐపిఎస్ కెఎ కుటుంబానికి చెందిన వనితలు సంక్రాంతి 3 రోజుల భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ జరుపుకున్నారు. భోగి నాడు, భోగి మంటలు మరియు భోగి పళ్ళు పిల్లల కొరకు; సంక్రాంతి కి పిండి వంటలు, పూజ, కొత్త బట్టలు, ముగ్గులు; కనుమ నాడు మాంసాహార వంటలు. వనితలు వారి వేడుకల యొక్క ఆసక్తికరమైన చిత్రాలను పంచుకున్నారు.
















## 'శిష్ట వెలుగు' సంక్రాంతి ప్రత్యేక సంచిక విడుదల

AIPSKA తన త్రైమాసిక ద్విభాషా ఆన్‌లైన్ వార్తాలేఖ, 'శిష్ట వెలుగు' - ది వాయిస్ ఆఫ్ శిష్టకర్ణమ్స్‌ని 13 జనవరి 2022న విడుదల చేసింది, దీనిని సంక్రాంతి ప్రత్యేక సంచికగా పేర్కొన్నారు. ఇది ఇరవై-ఏడు పేజీలను కలిగి సంచిక నం.4గా సూచించబడింది.



# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## వారం... వారం... సోమవారం

శ్రీ పి.వి. రమణ, సాహిత్య విద్యాప్రవీణ, ఎం. ఏ (సంస్కృతం), ఎం. ఏ (తెలుగు), ఎం. ఎడ్.

39 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. ప్రవృత్తి: సాహిత్యాభిలాష.

వారు వారం... వారం సోమవారం కార్యక్రములో కథలు ఎలా రాయాలి విషయంపై, ప్రతి వరం ఒక అంశంపై పోస్ట్ చేసారు.

1 వ వారం: అధ్యయనం - ఆవశ్యకత
2వ వారం: అధ్యయనం - పరిశీల
3వ వారం: బాషా సౌందర్యం
4వ వారం: రాయడం ఎందుకు
5వ వారం: రాయడం ఎలా
6వ వారం: ఆధునిక కథ ఆవిర్భావం
7వ వారం: ఆధునిక కథ విషయం
8 వ వారం: కథలు రాయడం ఎలా
9 వ వారం: కథలు రాయడంలో మెలుకవలు
10 వ వారం: ఆరుద్ర గారు చెప్పిన కథలు రాయటానికి మెలకువలు పత్రిక లో వచ్చిన విషయం
11 వ వారం: కథ - కథా సంవిధానం
12వ వారం: కథ - కథా సంవిధానం
13వ వారం: కార్యక్రమం అనివార్య కారణాలవలన ఇవ్వ లేదు.
14 వ వారం: కథను చదవడం ఎలా?

నూతన సంవత్సరంలో కి అడుగిడుతూ ఈ ఆంగ్ల 2022 సంవత్సరంలో సభ్యులకు వారం వారం సోమవారం కార్యక్రమానికి స్వాగతం...

ప్రతి సోమవారం గ్రూప్ కి సెలవు కాబట్టి... ఆ రోజున పోస్టులు ఉండవు కనుక అదే రోజున గౌరవ సభ్యకవులలో ఆరితేరిన సాహితీపుంగవులు, కవులు పెద్దవారు, సాహిత్యాభిలాశ తో ముందుకు వెళ్లామనుకున్న అభ్యాసకులకు వారి వారి విలువైన సూచనలు "కథలు, కవితలు, రచన చేయాలంటే మెళకువలు, రక రకాల ప్రక్రియలు తెలియచేస్తే కొత్తవారు, మరియు సాహితీ ప్రయాణం చేస్తున్నవారు తెలియని విషయాలు తెలుసుకుని వారి వారి రచనా శైలినిమెరుగు పరచుకోడానికి ఉపయోగ పడుతుందని...

గత 13 వారాలుగా వారం వారం సోమవారం అనే కార్యక్రమం జరుగుతుంది.

కారణం... ఆ రోజున అడ్మిన్ అండర్లో ఉంటుంది. ఏ ఇతరపోస్టులు ఉండవుకనుక అభ్యాసం చేయుటకు ఆటంకం ఉండదు అనేది నా అభిప్రాయం. పెద్దలు కవులు వారిరచనా అనుభవాలను,

మీరు పంపించిన సలహాలు సూచనలు మీ విషయాలు సభ్యులకు తెలియ చేసి పోస్టు చేస్తాను.

ఈకార్యక్రమం చేయడంలో ఉద్దేశం...

రాయడానికి అందరూ ఉత్సాహం చూపుతున్నారు. మంచి మెలకువలు తెలుసుకుంటే ఇంకా బాగా రాయగలరని ఆశిస్తున్నాను.

నా వాట్స్ అప్ నెంబర్ 9440326093. పెద్దలు పంపిన్ వివరణతో మీ విషయాలు తెలియచేస్తూ పోస్ట్ చేస్తాను.

సహకరించి అందరూ చక్కగా రాయటానికి ఈ కలం స్నేహితులు కళావేదిక ద్వారాచేయూత నివ్వండి.

నమస్కారాలుతో...

మీ

*గౌరిప్రసాద్ కరకవలస,*
*అడ్మిన్ బృందం, కలం స్నేహితులు*

## పద్మశ్రీ సినిమా – కలం స్నేహితుల బృందం

24-1-2022 నాడు మొదటిఆట కు శ్రీకాకుళం పట్టణంలోని సూర్యమహల్ థియేటర్ కు కుటుంబసభ్యులు, మిత్రబృందంతో వెళ్ళి పద్మశ్రీ సినిమా చూడడం జరిగింది.

ఫోటోలో (L to R) చి. డి. హర్ష, చి ఆర్.సంతోష్, చి. డి.సూర్య, శ్రీమతి గీత, శ్రీ డబ్బీరు గోవిందరావు, శ్రీ పి.శ్రీరామ్ కుమార్, శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు, శ్రీ యన్. శ్రీనివాసరావు, శ్రీ యన్.శ్రీనువాసరావు మరియు శ్రీ జాక త్రివిక్రమ్ దేవ్ గార్లు.



సినిమా ఆద్యంతమూ నూతనత్వంతో ఉండి యువతరాన్ని ఆకట్టుకునే రీతిలో ఉంది..దర్శకులు శ్రీ యస్ యస్ పట్నాయక్ గారికి అభినందనలు. ఈ సినిమాలో మన కలంస్నేహితులు-కళావేదిక బృందంలోని సభ్యులు సుమారు పదిమందికి అవకాశం ఇచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉంది..వీరికి మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శించబడాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.




22-1-2022 నాడు వైజాగు చిత్రాలయాలో పద్మశ్రీ సినిమాను కుటుంబసభ్యులు, మిత్రబృందంతో చూసిన మన కలం స్నేహితులు అడ్మిన్ లలో ఒకరైన శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారికి...

అలాగే 23-1-2022 నాడు గోపాలపట్నం శంకర్ థియేటర్ లో పద్మశ్రీ సినిమాను కుటుంబసభ్యులు, మిత్రబృందంతో చూసిన కలంస్నేహితులు-కళావేదిక మరో అడ్మిన్ మా సోదరుడు శ్రీ బలివాడ హరిబాబుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



బలివాడ సత్యారావు
వ్యవస్థాపక అడ్మిన్
కలంస్నేహితులు-కళావేదిక

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## చిత్రకవితలు



శ్రీ కరకవలస గౌరీశంకర్ నిర్వహణ లో ప్రతి బుధవారం చిత్రకవిత లు ఆద్యంతం అలరించాయి. హరిదాసు... సంక్రాంతి చిహ్నం హరిదాసు... గోవు కు నమస్కారించే బాలుని సంస్కారం... కూతురుకు చదువు నేర్పే తల్లి... రిపబ్లిక్ డే సైనికుడికే స్ఫూర్తి...

40-45 మంది కవులు తమ స్వంత కవితలు పంపారు.







## తపో ముద్ర లో మనుషులు

సహరిలో ప్రచురితమైన శ్రీ మానపురం రాజా చంద్రశేఖర్ కవితాలహరి... అప్రతిహతమైన భావ ఝురి. కవితలు శీర్షికలో మొదటి కవిత గా ప్రచురితమైయ్యింది. వారికి లేఖ తరుపు శుభాభినందనలు.


ఈ వారం సహరి


కథలు
1. మోహం మూడువాళ్లే - వీరేశ్వరరావు మూల 8
2. రెండు వేలు - పేట యుగంధర్ 34
3. ప్రణయ ప్రయాణం - మొగిలి అనిల్‌కుమార్‌రెడ్డి 44
4. ఆ కోపం వెనుక - గంగాధర్ వడ్లమన్నాటి 70
5. అమ్మ - శైలజామిత్ర 84
6. పరుల కోసం - దుర్గముహాంతి మోహనరావు 92
7. పెరుగు బక్కెట్ - పెనుమాక నాగేశ్వరరావు 112
బాలల కోసం
1. రాజా మూర్ఖత్వం - సభికుని సమయస్ఫూర్తి - పాన్నాడ గౌరి 108
2. అద్భుతలోకం - శ్రీ సుధామయి 124
సీరియల్స్
1. ముసుగు - కె.కె.భాగ్యశ్రీ 20
2. చంద్రహాస - అయినూరి మురళీకృష్ణ 54
3. బంగారు గనులు - సామ్రాట్ 76
4. ప్రేమకోసం - మనువులేటి సత్యశ్రీనివాస్ 102
కవితలు
1. తపోముద్రలో మనుషులు - మానాపురం రాజా చంద్రశేఖర్ 39
2. బ్రతుకు చిత్ర సత్యాలు - ఆదిత్య కాపుటూరి 59
3. జనని భారతి - రాపుల కిరణ్మయి 81
4. సర్వం మిథ్య..! - సుజాత.పి.వి.ఎల్ 95
సాహితీ కెరటాలు
1. విపిడి ప్రసాదరావు పరిచయం 42
పోటీ పరీక్షలకోసం
1. సివిల్స్ - రాష్ట్రాల సరిహద్దుల సమస్యలు - అనిరుధ్ జి కె ఎస్ 30
2. మీరైతే ఏం చేస్తారు?-40 32
3. మీరైతే ఏం చేస్తారు?-38 సమాధానం 33
శీర్షికలు
1. తెలుగు కథానిక శతవార్షిక సందర్భం - డా. నాగసూరి వేణుగోపాల్ 16
2. ఉచిత సంతాన సాఫల్య శిబిరం! - చంద్ర ప్రతాప్ 48
3. శ్రీకృష్ణావతారం - జగన్నాథశర్మ 62
4. యువతకు భగవద్గీత చూపించిన దారి - మొందెపు ప్రసాద్ 74
5. ఆధ్యాత్మికం - మానవత్వం - జీవన దృక్పథం - మనువులేటి సత్యశ్రీనివాస్ 82
6. మనోదర్పణం - 'తథాస్తు' అవుతుందా!...? - డా. దేశినేని వెంకటేశ్వర రావు 90
7. అలనాటి అద్భుతచిత్రం - శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర-3 - పోతం నాగభూషణం 97
8. గోచార వారఫలములు - బ్రహ్మశ్రీ పంచాంగం మదన్‌మోహన్ 116
9. సహరంగం-31 సుధామ 128
10. పిక్చర్ క్విజ్-51 - ఆద్య కంతేటి 129
11. పర్యాటకం - ఫిరోజ్ షా కోట్లా, ఢిల్లీ 130


సంపుటి :2 | ముఖచిత్రం : అల్వీ పంజికరణ్ | సంచిక-24

### తపోముద్రలో మనుషులు



మనుషులందరూ
సమాధుల్లో నిద్రపోరు

కొందరు మౌనతపస్సులో కూడా
యోగ ధ్యానం చేస్తారు

గతించిన కాలాన్ని
భూత భవిష్యత్తు దృశ్యాల్ని
అంతర్ముఖంతో ఆత్మగా మారి
సంభాషిస్తుంటారు

చేతిరేఖలు చెరిగిపోయినట్టుగా
నుదుటి రేఖలు చెదిరిపోవుగా!

అంచెలంచెలుగా కొనసాగే
ఈ సృష్టి ధర్మ ప్రయాణంలో
ప్రతి మనిషీ ఒక నీటిబిందువే!

అమ్మ గర్భ సంచిలోంచి
నవమాసాల బంధవిముక్తి ఎదురు చూపులోంచి
ఈ నేలపై నీటిబిందువుగా రాలిపడి,
మృత్యుఒడిలోనే చివరికి అదృశ్యమైపోవడం
ఒక సహజ పరిణామం!

చరాచర జగత్తు మనుగడకు
ఆది మూలం
ఈ జగతి నడకలోని వ్యవస్థ తీరుతెన్నులే కదా!

జనన మరణాలు సహజప్రక్రియలు
వేసిన ప్రతి అడుగులోనూ
ఒక జీవ ప్రతిబింబం రూపుకడుతుంది

అలా దీర్ఘనిద్రలో శ్వాశతీసే మనుషులంతా
తపోముద్రలో లీనమై ఋషులుగా
లోకానికి వెలుగునిస్తుంటారు!


- మానాపురం రాజా చంద్రశేఖర్,
7794039813




# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | కె సంతోష్ లహరి పట్నాయక్ |
| ఇంటిపేరు | కొండవలస |
| తండ్రి పేరు | కె.వి.ఎస్. రమేష్ పట్నాయక్ |
| గోత్రం | ఆత్రేయస |
| పుట్టిన తేది | 18-Aug-1997 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి TCS. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | 1992-1996 మధ్య పుట్టిన సంవత్సరం, సాఫ్ట్వేర్ / |

| | |
|---|---|
| పేరు | భార్గవి |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.జగన్మోహన రావు |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 28-May-1994 |
| నక్షత్రం | ఉత్తరాషాఢ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి IBM. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్ మాత్రమే, పాన్-ఇండియా, హైదరాబాద్, |

| | |
|---|---|
| పేరు | అనుశ్రేయపట్నాయక్ |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | ప్రసాద్ కె.ఆర్.ఎస్. |
| గోత్రం | ఉల్కేశ్వర |
| పుట్టిన తేది | 24-Sep-1994 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి GRM టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ (ఇంటి నుండి |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | బాగా అర్హత కలిగిన వరునికి ప్రాధాన్యత |



| | |
|---|---|
| పేరు | సాయిరాం నరేంద్ర |
| ఇంటిపేరు | మానాపురం |
| తండ్రి పేరు | ఎం.చంద్రశేఖర్ పట్నాయక్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-Mar-1994 |
| నక్షత్రం | శ్లేష |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి టెక్-బెంగళూరు |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | B.TECH, ఉద్యోగం, 5.6 "పైన |

| | |
|---|---|
| పేరు | సాయి లక్ష్మణ్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.చంద్ర మౌళి |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 30-Jan-1992 |
| నక్షత్రం | శ్లేష |
| ఎత్తు | 5' 5" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి కాకతియా ఇన్స్టిట్యూట్. టెక్ యొక్క. |
| పనిచేసే స్థలం | వరంగల్, తెలంగాణ |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | ఇంజనీరింగ్ ఆ పైన, సాఫ్ట్వేర్ కాదు, ఆంధ్ర, |

| | |
|---|---|
| పేరు | శ్రీకాంత్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బిస్రా |
| తండ్రి పేరు | బి.శ్రీనివాస్ పట్నాయక్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 6-Apr-1990 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ACS హైదరాబాద్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ ఆ పైన, ఉద్యోగి, హైదరాబాద్ |

| | |
|---|---|
| పేరు | తరుణ్ |
| ఇంటిపేరు | జమీలీ |
| తండ్రి పేరు | జె.ఎస్.వి.సుబ్రహ్మణ్యం |
| గోత్రం | పరాశర |
| పుట్టిన తేది | 12-Jun-1992 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి భడెస్టాన్, అహ్మదాబాద్లో QA లీడ్ |
| పనిచేసే స్థలం | అహ్మదాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | B.TECH, MBA, MCA, ఉద్యోగ పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | హిమకిరణ్ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | రఘుపాత్రుని సాయిబాబు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 20-May-1988 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 5" |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | సొంత సంస్థ వియాన్ |
| పనిచేసే స్థలం | ముంబై |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | B.TECH పైన; |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికి. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# ఆరోగ్యమస్తు

## సౌజన్య కుప్పిలి ద్వారా ఉచిత ఆరోగ్య వ్యాయామాలు

శ్రీమతి సౌమ్య కుప్పిలిని 'లేఖ' ద్వారా పరిచయం చేస్తున్నాము. ఆమె భర్త శ్రీ కె ప్రకాష్. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీ మితి శ్రీరామ్, మరియు శ్రీమతి కుసుమ్ కుమార్తె. ఆమె అత్తమామలు దివంగత శ్రీ కుప్పిలి కాశీ విశ్వనాథ్ రావు మరియు దివంగత శ్రీమతి రేవతి.

ఆమె తన ఎమ్ ఎస్ సి మైక్రోబయాలజీ పూర్తి చేసి హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ కమ్యూనిటీ లో పనిచేస్తోంది. ఏదైనా అస్వస్థతకు ఆరోగ్యకరమైన పోషకాహార మద్దతుతో ఆమె అవగాహన కల్పిస్తుంది.

ఆమె మాటల్లో "మేము ప్రతిరోజూ 9000+ మందికి సహాయం చేస్తున్నాము.

1- మేము ఉచిత లైవ్ వర్కౌట్‌లను అందిస్తున్నాము

→రోజూ ఉదయం 6 గం నుండి 7 గం వరకు

2- ఉత్తమ ఆరోగ్యం & వెల్నెస్ అవగాహన సమాచారాన్ని అందించడం

→రోజూ ఉదయం 8 నుండి 8.30 వరకు

3- సందేహాలను నివృత్తి చేయడం మరియు జీవనశైలి దిద్దుబాట్లలో సహాయం చేయడం

→సోమ-శని సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు

ఈ అన్ని సేవలు

@ఉచితం-------- ఉచితం----------- ఉచితం

3 రోజుల ట్రయల్ సెషన్ కోసం వాట్సప్ చేయండి.

మీకు ఆసక్తి ఉన్నట్లయితే చేరండి, షేర్ చేసి ఆసక్తి ఉన్న వారికి సహాయం చేయండి.

ధన్యవాదాలు.

సంప్రదించండి: సౌజన్య కుప్పిలి @8280520925."













## జూమ్-జనవరి మధ్య సీజన్‌లో నిర్వహించబడిన వర్చువల్ సెషన్‌లు









# సౌందర్యమస్తు



## ఆభరణాల మోడలింగ్

'జ్యూలెరీ మరియు యాక్సెసరీల కోసం మోడలింగ్ విషయానికి వస్తే, ప్రధాన విషయం - ఆభరణాలని హైలైట్ అవనివ్వండి.' అని హైదరాబాద్ కు చెందిన మన ఫ్యాషన్ ఔత్సాహికురాలు సుదీప్తి బెహారా అంటారు.





## మీ పిల్లల చర్మాన్ని మృదువుగా ఉంచండి

మీ బిడ్డ చర్మాన్ని మృదువుగా ఉంచడానికి మీకు సహాయపడే కొన్ని చర్మ సంరక్షణ చిట్కాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:



ఇవి మీ బిడ్డ యొక్క సహజ ఛాయను మెరుగుపరచడానికి సహాయపడనప్పటికీ, అవి మృత కణాలను తొలగించడానికి మరియు మృదువైన నిర్మాణాన్ని నిలుపుకోవడానికి సహాయపడవచ్చు. అయితే, వీటిలో దేనినైనా ప్రయత్నించడానికి ముందు, కొంతమంది పిల్లలకు కొన్ని పదార్థాలకు అలర్జీ ఉండవచ్చని గుర్తుంచుకోండి; అందువల్ల, ప్యాచ్ టెస్ట్ సలహా ఇవ్వబడుతుంది.

**1. పాలు & పసుపు మిశ్రమాన్ని అప్లై చేయండి:**

మొటిమలను తగ్గించడంలో మరియు ఛాయను మెరుగుపరచడంలో పసుపు ప్రభావవంతంగా ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. పసుపులో ఉండే కర్కుమినాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు స్కిన్ లైట్నింగ్ గుణాలను కలిగి ఉంటాయి. పసుపు మరియు పాలు కలిపి, మీ పిల్లల ముఖం, చేతులు మరియు మిగిలిన శరీర భాగాలపై మెత్తగా పేస్ట్ చేయండి. దానిని ఆరనివ్వండి. మెత్తని తడి గుడ్డ ఉపయోగించి ఎండిన పేస్ట్‌ను తుడవండి. పాలు-పసుపు పేస్ట్ తీసివేసిన తర్వాత, క్లీన్సర్, సబ్బు ఉపయోగించకుండా వారికి స్నానం చేయండి.

**2. పెరుగు, టమోటా సారం మరియు ఓట్‌మీల్ మిశ్రమాన్ని పూయండి:**

పెరుగు, టొమాటో సారం మరియు ఓట్‌మీల్‌ని బాగా కలిపి, మీ పిల్లల చర్మం అంతటా ఈ మిశ్రమాన్ని పూయండి. సహజ మిశ్రమం మచ్చలను తగ్గిస్తుంది, చర్మానికి పోషణ కల్పించి మృదువైనదిగా చేస్తుంది. పెరుగుతో కలిపిన ఓట్ పౌడర్‌లో మాయిశ్చరైజింగ్, క్లెన్సింగ్ మరియు యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి, ఇవి చర్మం యొక్క సహజ ఆకృతిని నిలుపుకోవడంలో సహాయపడతాయి.

**3. రసాయనాలను నివారించి సహజ మూలకాలను పూయండి:**

మీ బిడ్డ చర్మంపై ఏదైనా కెమికల్ ప్రొడక్ట్ అప్లై చేయడాన్ని నివారించండి. సహజ మూలకాలను ఉపయోగించడం అనేది మీ బిడ్డ చర్మానికి నాణ్యతను మెరుగుపరచడానికి ఒక సమర్థవంతమైన మార్గం. మీరు మీ బిడ్డ యొక్క మొత్తం శరీరంపై స్వచ్ఛమైన అలోవెరా జెల్ ను అప్లై చేయవచ్చు. అలోవెరా చర్మం తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది.



**4. పసుపు, బీట్ రూట్ మిశ్రమాన్ని అప్లై చేయండి:**

మీ టీనేజర్ మొటిమలు మరియు పొడి చర్మానికి గురయ్యే అవకాశం ఉంటే, బీట్ రూట్ రసంలో పసుపు పొడిని కలపండి. మందపాటి పేస్ట్ తయారు చేసి మీ బిడ్డ చర్మానికి అప్లై చేయండి. బీట్ రూట్ లో మొటిమలు తగ్గించే లక్షణాలు ఉన్నాయని, పసుపు చర్మాన్ని పోషణతో, మృదువుగా ఉంచడానికి సహాయపడుతుందని అంటారు.




**5. పెరుగు మరియు ఎండిన నారింజ తొక్క మిశ్రమాన్ని ఉపయోగించండి:**

చర్మంపై పెరుగు వల్ల కలిగే ప్రయోజనాలపై పరిమిత పరిశోధనలు ఉన్నాయి. అయితే, పెరుగు లేదా ఇతర పులియబెట్టిన చర్మ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన మరియు మృదువైన చర్మాన్ని అందించవచ్చని తాజా అధ్యయనం సూచిస్తోంది. అలాగే, ఎండిన నారింజ తొక్క చర్మాన్ని తేమగా మరియు మృదువుగా ఉంచడానికి సహాయపడవచ్చు. పెరుగు మరియు ఎండిన నారింజ తొక్క మిశ్రమాన్ని తయారు చేసి మీ బిడ్డ చర్మానికి అప్లై చేయండి.

-లతా చౌదరీ పంచుకున్న చిట్కాలు

# ప్రతిభాస్థలి

## చి. కె. గాయత్రి చిత్రలేఖనం



చి. కాశీమహంతి గాయత్రి శ్రీకాకుళం జిల్లాలోని మేఘ-వరంలో 8వ తరగతి చదువుతోంది.

అందమైన స్కెచ్‌లు మరియు కళల లో అభిరుచి ఉన్న ఆమె శ్రీ. కె. సూరిబాబు కుమార్తె. ఆమెను ప్రోత్సహిద్దాం.













## నాగపూర్ అబ్బాయి ఆదిత్య రేఖాచిత్రాలు



నాగ్‌పూర్‌లో 6వ తరగతి చదువుతున్న 11 సంవత్సరాల చి. ఆదిత్య పట్నాయక్ గీసిన రేఖాచిత్రాలు. ఈ అబ్బాయి శ్రీ కొండవలస శ్రీనివాస్ రావు, రాయ్‌పూర్ గారి బావ శ్రీ వి.ఎం.ఎం. పట్నాయక్, రిటైర్డ్ ఏ.డి.ఈ.ఈ (ఆప్) నాగ్‌పూర్ గారి మనవడు.









# భువన కరణం

## అభినయమే అభిరుచిగా - శ్రీ బలివాడ మల్లేశ్వరం పట్నాయక్



శ్రీ బలివాడ మల్లేశ్వరం పట్నాయక్ విజయవాడలో వృత్తిరీత్యా ఫిలిమ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లో పని చేస్తూ నాటక రంగం మీద అభిమానంతో గత 40 సంవత్సరాల నుండి ఈ రంగము లో కొనసాగుతున్నారు. నటుడిగా అనేక రకాల పాత్రలు ధరించారు. అందులో దేవుడు పాత్రలు, అమ్మవారి వేషము, సాయిబాబా వేషము, పరమశివుడు వేషములతో పాటు రంగస్థలం మీద పౌరాణిక, సోషల్ నాటకాల్లో కూడా నటించే అవకాశం ఆయన కు కలిగింది. నటించిన కొన్ని నాటకాల వివరాలు మరో మొహంజదారో, నయనం చిత్రం శాస్త్రాన్ని, అవును వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు, అమ్మా బైలెల్లినాదో, మా ఇంట్లో మహా శివుడు, వశీకరణం, గురివింద గింజలు, వడ్లగింజలో బియ్యపు గింజ, దండోరా కలుపుమొక్కలు, రంగుల లోకం, మా ఆవిడ బంగారం, సుందరి సుబ్బారావు, పరమాత్మ వ్యవస్థ, భూమిక, పెళ్ళికాని ప్రసాదు, చీకటి కోణము, వీటితోపాటు పౌరాణిక నాటకాలు అయిన రావణ కళ్యాణం, భరతవర్షం లో కూడా నటించారు. ఇది కాక చాలా షార్ట్ ఫిలిమ్స్ లోనూ, సారధి రంగ్ దేవకన్య లాంటి చిత్రాల్లో కూడా నటించడం జరిగింది.

నట జీవితంలో బాగా గుర్తుండిపోయిన జ్ఞాపకం ప్రముఖ హాస్యనటుడు శ్రీ కొండవలస లక్ష్మణరావు గారు మరియు సుత్తివేలు గారితో హాస్య ప్రవచనాలు అంటే కామెడీ స్కిట్స్ లో కూడా వారితో నటించటం.

అలాగేనా సుదీర్ఘమైన నాటక ప్రయాణంలో వేసిన పాత్రలకి ప్రభుత్వం వారు కందుకూరి అవార్డు కూడా ఇవ్వటం చాలా ఆనందకరమైన విషయంగా భావిస్తున్నారు.

సుదీర్ఘ నటనా ప్రయాణంలో విలన్, హాస్యనటుడు, స్త్రీ పాత్రలు, హిజ్రాపాత్రలు దేవుడుపాత్రలు ఇలా రకరకాల వేషధారణ చేయటం నాకు కళామతల్లి ఇచ్చిన వరము భావిస్తున్నానని తెలిపారు. ఈ విధము గా లేఖ ద్వారా మీ అందరిని కలవటం సంతోషం యూ గా ఉందని తెలిపారు.


















## స్వాతంత్ర సమర యోధులు శ్రీ రఘుపాత్రుని రంగనాధం



కీ. శే. శ్రీ రఘుపాత్రుని రంగనాధం గారు శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు. వీరు గాంధీ మహాత్ముడి పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని నౌపడ జైల్ లో 6 నెలలు పాటు కారాగార శిక్ష అనుభవించారు. వీరి ధర్మపత్ని శ్రీ బుల్లెమ్మ గారు కూడా ఆయన అడుగుజాడల్లో పయనించారు. స్వాతంత్ర్య సమరయోధులు కు రహస్యం గా భోజన సదుపాయాలు కల్పించేవారు. స్వాతంత్ర్య అనంతరం కూడా వీరికి గుర్తింపు చాలా సంవత్సరాలు వరకు లభించలేదు. 1984 మార్చి 21 వ తేదీన రంగనాధం గారు పరమపాదించారు. తరువాతి కాలంలో విశాఖపట్నం లో



జరిగిన శిష్టకరణం స్వాతంత్ర్య సమరయోధులు సన్మాన కార్యక్రమం లో వీరి ధర్మ పత్నీ శ్రీ బుల్లెమ్మ గారిని ఘనంగా సత్కరించారు. ఇలాంటి ఎందరో మహానుభావుల చరిత్ర కాలగర్భంలో కలిసి పోయి మరుగున పడిపోతున్నాయి. ఇటువంటి అజ్ఞాత యోధులును స్మరించు కోవడం మన బాధ్యత.

*రాజేశ్ బెహరా, ఈలురి వెంకట సాయిబాబా*

# మన సాంప్రదాయ సంపద

## సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు - రెండవ భాగం

మనం తరుచుగా వినే కొన్ని సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు తెలుసుకోవాలని అనిపించడం సహజం కదా! అలాంటి వాటిని కొన్నింటిని మీకోసం సిద్ధం చేశారు, చూడండి.

ప్రతి నేలా కొన్ని వాక్యాలను 'లేఖ' మీ ముందుకు తీసుకువస్తుంది. ఈ నెల వాక్యాలు:

- స్వర్గాదపి గరీయసి
- కృషితో నాస్తి దుర్భిక్షమ్
- బ్రాహ్మణానా మనేకత్వం
- యథా రాజా తథా ప్రజా
- పుస్తకం వనితా విత్తం

ఇపుడు వీటి పూర్తి పాఠాలు చూదామా?

అపి స్వర్ణ మయీ లంకా
న మే రోచతి లక్ష్మణ!
జననీ జన్మ భూమిశ్చ
స్వర్గాదపి గరీయసి

సోదరా, లక్ష్మణా! ఈ లంక బంగారు మయ మయిన దైనప్పటికీ నాకు నచ్చదు. ఇక్కడ ఉండ లేను. ఎందుకంటే, తల్లి, పుట్టిన ఊరు స్వర్గం కంటె గొప్పవి కదా!

కృషితో నాస్తి దుర్భిక్షమ్
జపతో నాస్తి పాతకమ్
మౌనేన కలహం నాస్తి
నాస్తి జాగరతో భయం.

చక్కగా వ్యవసాయం చేస్తే కరవు అనేది ఉండదు. జపతపాలు చేస్తే పాపం పోతుంది. మౌనంగా ఉంటే ఎవరితోనూ విరోధమే ఉండదు. జాగురూకతతో ఉంటే దేనికీ భయపడే పని లేదు.

గజానాం మం బుద్ధిశ్చ
సర్పాణా మతి నిద్రతా
బ్రాహ్మణానా మనేకత్వం
త్రిభిర్లోకోపకారకమ్

ఏనుగుల మందబుద్ధి తనం, పాముల అతి నిద్రా గుణం, బ్రాహ్మణులలో ఉండే అనైక్యత ... వీటి వల్లన లోకోపకారం జరుగుతోంది కదా!

రాజ్ఞ ధర్మిణి ధర్మిష్ఠా,
పాపే పాప పరా: సదా
రాజాను మను వర్తంతే,
యథా రాజా తథా ప్రజా!

రాజు ధర్మ పరుడయితే రాజ్యం ధర్మ పథంలో నడుస్తుంది. పాప వర్తనుడయితే రాజ్యం పాప పంకిల మవుతుంది. ఎప్పుడూ ధర్మాధర్మాలు రాజుని అనుసరించి నడుస్తాయి. రాజు ఎలా ఉంటే, ప్రజలూ అలాగే నడచు కుంటారు.

పుస్తకం వనితా విత్తం
పర హస్తం గతం గత:
అథవా పునరా యాతి
జీర్ణం భ్రష్టా చ ఖండశ:

పుస్తకం, స్త్రీ, ధనం ఇవి మన వద్ద ఉన్నంత సేపే. ఇతరులు చేతిలో పడితే మరి వాటి పని అంతే. తిరిగి వస్తాయను కో వద్దు. ఒక వేళ వచ్చినా, సర్వ నాశన మయి పోయిన స్థితిలో మనకి తిరిగి దక్కుతాయి సుమీ. (స్త్రీని జాగ్రత్తగా చూసుకోవాలి అనే భావం ఇక్కడ గ్రహించాలి)

*(సశేషం)*

## మనస్సు, కాలము, పంచభూతములు



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

ఆధునిక కాలంలో మనస్సుకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. చురుకైన మనస్సును కలిగి ఉండటం మంచి విషయంగా పరిగణించబడుతుంది.

మనస్సు అంతిమ వాస్తవికతగా పరిగణించబడుతుంది. ఆధ్యాత్మిక దృక్కోణంలో మనస్సు ముఖ్యం కాదు. ఆత్మ సాక్షాత్కారానికి మనస్సు ఆటంకం అవుతుంది.

మనస్సు కాలప్రమాణములో పరిమితం చేయబడింది. విజ్ఞానము మానసిక స్థాయికి మించినది. మనస్సు, బుద్ధి అనేవి కేవలం చారిత్రక అనుభవాల సమ్మేళనము. మనసు ఈ చారిత్రాత్మక అనుభవాల నుండి సొంత మేధస్సును సృష్టిస్తున్న తప్పుడు అభిప్రాయాన్ని ఇస్తుంది. మనస్సు కారణం మరియు ప్రభావానికి పరిమితం అయి ఉంది. అయితే ఆత్మ కారణం మరియు ప్రభావానికి అతీతమైనది. ఇది పుట్టనిది, ఎప్పుడూ ఉంటుంది మరియు అన్నింటిలోనూ వ్యాపించి ఉంది. జీవి పుట్టుక ద్వారా మనస్సు మరియు దానితో పాటు శరీరాన్ని తీసుకున్నప్పుడు, ఆత్మ మనస్సునకు, కారణం మరియు ప్రభావానికి పరిమితం అయినట్లు కనిపిస్తుంది. నిజమైన జ్ఞాన స్వరూపము అనంతమై, గతం, వర్తమానం మరియు భవిష్యత్తు పై ఆధారపడదు. ఈ జ్ఞానము మనస్సు మరియు అహంకారానికి మించినది. ఈ విధముగా ఆత్మ కారణారహితముగ ఉంటుంది. అటువంటి విశ్వ మేధస్సును మనస్సు యొక్క పరిమితుల నుండి అర్థం చేసుకోలేము లేదా వివరించలేము.

గ్రంథాలు వైరాగ్యాన్ని కలిగి ఉండాలని సూచిస్తున్నాయి. సాధకుడు రాగం (కోరికలు), ద్వేషాలనుండి దూరంగా ఉండి సమస్థితిని పాటించి ఉండవలెను. ఒక ప్రవీణుడు

మనస్సు యొక్క అన్ని ప్రతిచర్యలను వదిలివేసి, మనస్సు లేని స్థితిని సాధించును. ప్రవీణుడు ప్రస్తుతములో జీవిస్తూ, గత చింతలు మరియు భవిష్యత్తు ఆందోళనలు మరియు ప్రణాళికల గురించి మనస్సుని రంజింపచేయడు. అతను నిజంగా మనస్సుకి అతీతమైన స్థితిని సాధిస్తాడు. ఈ స్థితిలో దైవ సంకల్పము ప్రవహిస్తుంది, మరియు అతని జీవితం ప్రవహించే వాస్తవికత అవుతుంది. అదే నిజమైన శరణాగతి. మనస్సు సందేహించదు మరియు ప్రశ్నించదు మరియు పూర్వ, వర్తమాన, భవిష్యత్తులకు అతీతముగా ఆత్మ సాక్షాత్కారము కలుగును అని చెప్పబడింది. ప్రపంచం అనేది పరమశివుని యొక్క సృష్టి అనగా అతడి ఊహాగానము. జీవితం కేవలం ఆ దైవ సంకల్పానుసారము సాగించడమే. జీవిత విశేషాలు దైవ నిర్ణయాలు అని నిశ్చయముతో ఉండడాన్ని సాధన చేయాలి. జీవితం కేవలం ప్రారబ్ధాన్ని అనుసరించడము కోసమే అని సాధకుడు గ్రహించి జీవిత సంఘటనలతో ఎక్కువ ప్రమేయం మరియు అనుబంధం లేకుండా జీవించాలి.

అయితే సాధకుడు మనస్సును ఉపయోగించే మనస్సుకి అతీతమైన స్థితికి చేరుకోవాలి. మనస్సు యొక్క ప్రవర్తనను విశ్లేషిస్తూ మనస్సు ఆడే రాగ, ద్వేషాల ఆటను నివారించడానికి మనస్సునే ఆయుధంగా (కత్తి) ఉపయోగించాలని క్షురిక ఉపనిషత్తు ఉద్దేశిస్తుంది. ఈ అభ్యాసం కొనసాగితే, ఆలోచనలు తగ్గిపోతాయి,

మరియు మనస్సు వాస్తవికతను గమనించడానికి లొంగిపోతుంది. గురువుల అనుగ్రహంతో సాధకుడు నేనే పరమ సత్యమని గ్రహించి, ప్రాపంచిక విషయాలు కేవలం మాయ అని తెలుసుకోగలడు.

# ఐక్యవేదిక విశేషాలు

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీతాకోకచిలుక వేడుకలు

శిష్టకరణం ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీకాకుళం, విశాఖపట్నంలో "శిష్టకరణం సీతాకోకచిలుక బిజినెస్ మీట్" "బటర్ ఫ్లై సెలబ్రేషన్స్" పేరుతో "గొంగళి పురుగు నుండి సీతాకోకచిలుకగా మారడం" అనే నినాదంతో శిష్టకరణం యువత కోసం భౌతిక సమావేశాలను నిర్వహించింది.

### శ్రీకాకుళంలోని సన్‌రైజ్ కన్వెన్షన్‌లో...



స్వర్గీయ శ్రీ డబ్బిరు కామేశ్వర దాసుబాబు గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో స్పెక్ట్రమ్ కార్యక్రమం 2022 జనవరి 6వ తేదీన శ్రీకాకుళంలోని సన్‌రైజ్ కన్వెన్షన్‌లో జరిగిన శిష్టకరణం బిజినెస్ మీట్ ప్రేక్షకులను ఉద్దేశించి ఐక్యవేదిక బృంద సభ్యులు సర్వశ్రీ దశమంత్రి నరేష్, మంత్రి నరసింహారావు, శేఖరమంత్రి నరహరినాథ్, మంత్రి బాల గంగాధర్ మరియు అవిలాల శ్రీధర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు స్పాన్సర్ చేశారు.



సన్‌రైజ్ కన్వెన్షన్‌లో ఐక్యవేదిక బృంద సభ్యులను ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యుడు శ్రీ పక్కి దివాకర్ సత్కరించారు.

ఎడమ నుండి కుడికి -

శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ దశమంత్రి నరేష్, శ్రీ మంత్రి నరసింహారావు, శ్రీ మంత్రి బాల గంగాధర్, శ్రీ పక్కి దివాకర్, శ్రీ శేఖరమంత్రి నరహరి నాథ్, శ్రీ అవిలాల శ్రీధర్, శ్రీ పొలుమహంతి ఉమామహేశ్వర రావు



కొత్త వ్యాపార అవకాశాలను అందిస్తున్న మంత్రి నరసింహారావు. అతను శిష్టకరణం యొక్క ఇతర వ్యాపార సంస్థల గురించి కూడా వివరించారు మరియు వ్యాపారాల అభివృద్ధికి, ప్రమోషన్ కోసం వారి సేవలను వినియోగించుకోవాలని ప్రేక్షకులను అభ్యర్థించారు. శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శ్రీ సదాశివుని కృష్ణ, డైరెక్టర్, AP శిష్టకరణం కార్పొరేషన్, శ్రీ మురహరి సింహగిరి పట్నాయక్. శ్రీ సదాశివుని లక్ష్మణరావు, డా. డబ్బిరు గోవింద్ రావు, శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ మ్యాజిక్ సాగర్, శ్రీమతి. సరిత, శ్రీ అల్లెనా గోవింద్ చిత్రంలో కనిపిస్తున్నారు.

### గాజువాకలో SBT హోటల్‌లో...

9 జనవరి, 2022న పాత గాజువాకలోని SBT హోటల్‌లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన “శిష్టకరణ సీతాకోకచిలుక వేడుకలు” ను కలాం స్నేహితులు కళావేదిక స్పాన్సర్ చేసింది.







ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ కరకవలస గౌరీప్రసాద్ కు మరియు ఇతర అడ్మిన్ లు శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు, శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ కుప్పిలి భీమేశ్వర రావు, మరియు శ్రీవాడాడ చంద్రశేఖర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు.



ముఖ్య అతిథి, శ్రీ ఉర్లాం జయ మన్మధ రావు (UJM రావు), AP మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, SBT హోటల్‌లో ఈ బిజినెస్ మీట్‌లో ప్రసంగించి తన ఆముల్యమా సందేశాన్ని వినిపించారు.

ఈ మీటింగ్ లో

శ్రీ దాధిరావు జగన్నాథ్, రెటోస్ అప్ వ్యవస్థాపకుడు తన కొత్త వెంచర్ గురించి, ఐక్యవేదిక బృంద సభ్యులు, శ్రీ డబ్బిరు సురేష్ ఈ-కామర్స్ వ్యాపారంలో వెంచర్ చేయడంలో నిర్ణయాత్మక ప్రక్రియ గురించి, శ్రీ మంత్రి నరసింహం తన నీటి వ్యాపార ప్రణాళికల గురించి మాట్లాడారు. అలాగే బృందం శ్రీ జె.వి. చంద్రబాబు నుండి శిష్టకరణము లకు సోలెన్ ఫార్మా నుంచి వ్యాపార అవకాశాలను వివరించారు. శ్రీ మంత్రి నరసింహారావు తన రాబోయే స్నాక్స్ తినుబండారాల అవుట్‌లెట్‌ల గురించి వివరించారు.

ఈ మీటింగ్గొప్ప విజయాన్ని సాధించింది మరియు టీమ్‌ను మరింత ముందుకు నడిపించి, ప్రోత్సహం కలిగించిన అందరికి ఐక్య వేదిక, లేఖ నుండి ధన్యవాదములు.

# ఐక్యవేదిక విశేషాలు

## ఐక్యవేదిక శ్రీకాకుళం, విశాఖపట్నం పర్యటన దృశ్యాలు
























# ఐక్యవేదిక విశేషాలు

## "సీతాకోకచిలుక" కార్యక్రమాలు; దృఢపరచబడ్డ 'లేఖ'

జనవరి 2022 ఐక్యవేదికకు ఒక విశేషమైన నెల, మేము మొట్టమొదటిసారి ఆఫ్లైన్ కానీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీకాకుళం, గాజువాక (వైజాగ్) లలో రెండు కార్యక్రమాలను మన శిష్టకరణ సంఘంలో వ్యవస్థాపకత్వం అనే ఇతివృత్తంతో నిర్వహించడం జరిగింది.

ఇకపోతే, లేఖపట్ల ఆదరణ పెరుగుతూనే ఉంది. ఇప్పుడు తరచుగా కంట్రిబ్యూట్ చేసే కొందరిని మా బృందంలో అధికారికంగా గుర్తిస్తున్నాము. వారిలో ఎస్.డబ్ల్యు.ఎ, తెలంగాణ తరఫున శ్రీ మోటూరి నారాయణరావు, కలం స్నేహితుల నుండి శ్రీ కరకవలస గౌరిప్రసాద్ మరియు బలివాడ సత్యరావు ఉన్నారు. అలాగే, చత్తీస్ గఢ్ కు చెందిన మరో ఔత్సాహికురాలు, శ్రీమతి ఆర్తీ పట్నాయక్ కూడా ఉన్నారు.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939

**ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**ఉప ప్రచురణ కర్త**



వందన ఆదివిష్ణు
80560 18566

**సహ సంపాదకులు**



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**CORRESPONDENTS**



నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625



నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448



అనంత ప్రసాద్ డొంకాడ
తెలంగాణ
99634 36716



నారాయణరావు మోటూరి
తెలంగాణ
93462 50304



సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468



సత్యారావు బలివాడ
కలం స్నేహితులు
99633 44957



గౌరీప్రసాద్ కరకవలస
కలం స్నేహితులు
98930 31580



బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400



ఆర్తి పట్నాయక్
ఛత్తీస్ గఢ్
83191 11213

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపాలం, భరత్ వికాస్, యజ్ఞ వివేక్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం.

మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.